ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

Thursday
24 July 2025

SUPHALA AKSHARAM

EDITOR: SK.YACOOB PASHA PAGES: 12 VOLUME: 08 ISSUE: 118 COST: 3/- TELANGANA

. గురువారం 24 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 118 వెల : రూ.3/- తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి



# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు



### వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు
### పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
### ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూలై23:**
తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు

## మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

### ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
### 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి
### మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి



**హైదరాబాద్,జూలై23:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.
200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శు భాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని
ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

## దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

### తెలంగాణ నేతలకు బిజెపి అన్యాయం చేస్తోంది
### ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
### ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్

**న్యూఢిల్లీ,జూలై23:**
బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ- ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా



## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

### మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం
### హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి



హైదరాబాద్,జూలై23: హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు..

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

### వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు
### అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం
### కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్



హైదరాబాద్,జూలై23: రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్,

# మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ- అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటు-న్నారు.. కానీ కాంగ్రెస్ కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చురకలంటించారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రులు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉందన్నారు. దమ్ముంటే అక్కడ తొలగించి.. తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని.. ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలను బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా

అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తం అయ్యారు. నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఏస్డీఆర్‌ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ- ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశర చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ- కంపెనీలను కోరారు పోలీసులు. మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పో-టె-త్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో ఉదయం నుంచి ముసురు వానతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లిలో ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద రోడ్డు కొట్టుకుపోయి మ్యాన్‌హోల్ బయటకు తేలింది. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వై జంక్షన్ నుంచి కూకట్‌పల్లిలోని భాజపా కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఓ అంబులెన్సు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. భరత్‌నగర్ వంతెన పైనా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

# నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

### ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే

### 413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బిఆర్ఎస్

### సర్వేపై అధికారులతో మంత్రిపొంగులేటి సమీక్ష



హైదరాబాద్,జూలై23: దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ఫ్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

### ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన

### ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం

### 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

హైదరాబాద్,జూలై23(:

గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం, నియామకాలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత

ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు

రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్టటసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.కాటేదాన్‌లో

డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

## శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

### కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

శ్రీశైలం,జూలై23: ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు-, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు- నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ-ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతోపాటు- ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## పరిశ్రమలు రావాలి....ఉపాధి దక్కాలి

### సిఎం రేవంత్ సంకల్పం ఇదే

### సచివాలయంలో ఫిక్కీ, సిఐఐ తదితర సంస్థలతో శ్రీధర్ బాబు






హైదరాబాద్,జూలై23: తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి... ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీ-ఎస్ టీ-ఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం అన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్‌ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టు-బడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్‌ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటు-న్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటు-న్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ-, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి







## యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాష

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 23:**

జిల్లాలో రైతులకు సరిపోయే యూరియా నిల్వలు ఉన్నాయని, అనవసరంగా ఫర్టిలైజర్ షాపుల యాజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని  బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. హైస్కూల్లో హాజరైన ఉపాధ్యాయుల వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు, మధ్యాహ భోజనంకు సంబందించిన రిజిస్టర్లను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. అలాగే మద్యాహ్న భోజనం తయారీని పరిశీలించి, తాజా కూగాయాలు, శుభ్రమైన నీటితోనే వంట చేయాలని సూచించారు.అనం తరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి పి హెచ్ సి లోనే సాధారణ ప్రసవాలు జరిగేటట్లు వైద్య సిబ్బంది కృషిచేయాలని అన్నారు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు  కార్యక్రమంలో డిఈవో భోజన్న, డిఏవో రామరావు నాయక్. ఎవో కె.శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ పణి కిషోర్ ఎంపిడివో శ్రీనివాసులు మెడికల్ ఆఫీసర్లు కమలహాసన్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# భూతగాధంతో వ్యక్తి హతం.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 23-అక్షరం న్యూస్ :-కే**

కసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ శివారులో భూతగాదాల విషయంలో కొనుగొండ మల్లేష్ తన బావ అయిన కంకాల ఉప్పలయ్యను ఇనుప రాడ్ తో కొట్టి అతి కిరాతకంగా చంపాడు ఇట్టి విషయముపై మృతిని భార్య కంకాల కోమల ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టడమైనది.ఈ వివరాలు కేసముద్రం మండల పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ముస్తాబాద్ మండల విద్యాసంస్థల బంద్ విజయవంతం..



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-23(అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్ర విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాల, జూనియర్ కళాశాలల బంద్ ముస్తాబాద్ మండల కేంద్రంలో విజయవంతమైంది ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు మెతుకు అజయ్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న రు 8వేల కోట్ల విద్యార్థుల స్కాలర్ షిప్, పీజు రియంబర్స్మెంట్  వెంటనే విడుదల చేయాలని  డిమాండ్ చేశారు.  మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని అన్నారు.విద్యారంగ సమస్యను పరిష్కరించాలని, వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌కు సహకరించి, విజయవంతం చేసిన విద్యాసంస్థలకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఓల్లెపు అభిలాష్, అజయ్, మందాడి సంజయ్, దబ్బేడ శివ, పులి వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ఆషాడ మాసం చివరి రోజు బోనం ఎత్తిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆషాడ మాసం చివరి రోజు పురస్కరించుకొని స్థానిక 42వ డివిజన్ మేదరి బస్తి నుండి బోటిక్ స్వప్న ఆధ్వర్యంలో భవాని శీను బోనం ఎత్తగా శివసత్తుల ఆటపాటలతో పోతురాజుల విన్యాసాలతో ఘనంగా బోనం కార్యక్రమం జరిగింది. 42 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు అమ్మవారికి బోనం సమర్పించడానికి భారీగా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్  పాల్గొని అమ్మవారి బోనంఎత్తుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే  మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గ ప్రాంత ప్రజలు  అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రామగుండం ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఇక్కడ యువత అన్ని రంగాలలో ముందుండాలని మహిళలు అమ్మవారి ఆశీస్సులతో అన్ని రంగాలలో ప్రాధాన్యత కలిగి ఉండాలని ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే  నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, సామమూర్తి మరియు డివిజన్ అధ్యక్షులు ఆడేపు దశరథం మరియు స్థానిక వ్యాపారస్తులు అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు బోనం ఎత్తుకొని ఈ కార్యక్రమానికి తరలివచ్చారు మహిళలు మీనాక్షి పద్మ వాసవి అంజలి రాజేశ్వరి స్రవంతి ఐశ్వర్య అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముస్తాబాద్ లో మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు







**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-23(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి  ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్  జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ సందర్బంగా ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూఆమె సాధారణ జీవితం గడుపుతూ, పార్టీ పట్ల ఆమె అంకిత భావాన్ని గమనించిన రాహుల్‌గాంధీ.. 2008లో ఆమెను ఏఐసీసీ కార్యదర్శిగా తన బృందంలో చేర్చుకున్నారని. 2009 లోక్‌సభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని మండసోర్ నుంచి పోటీ చేసిన మీనాక్షి, బీజేపీ అభ్యర్థి లక్ష్మీనారాయణ్ పాండేపై గెలుపొందారన్నారు తదనంతర కాలంలో పార్టీలో అత్యున్నతమైన సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితురాలి స్థాయికి ఎదిగి. తాజాగా కీలకమైన తెలంగాణకు ఇన్‌చార్జిగా నియమితులయ్యారాని. అన్నారు నిరాడంబరాతకు మరు పేరు గా ఉంటూ బాధ్యత లు నిర్వర్తిస్తున్న వారు మరిన్ని పదవులు చెపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు  మహిళా కార్యకర్తలు  పాల్గొన్నారు.

# ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే







**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 23:**

దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా కాలువల ద్వారా వచ్చే సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి కుడి ప్రధాన కాల్వతో పాటు చీటకోడూరు రిజర్వాయర్ కు వెళ్లే కాలువకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం సాగ నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు ఎమ్మెల్యే పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న వర్షాబావ పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తు కాల సేవల ద్వారా రైతులకు గోదావరి జలాలను అన్.ఆఫ్ పద్ధతి ద్వారా అందించడానికి చర్యలు తీసుకుంటుందని, ఇందుకు రైత లు సహకరించాలని అన్నారు. రైతులు ఎలాంటి అందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, పంటలను కాపాడే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దేవాదుల ఎస్ఈ సుదీర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, బొల్లం అజయ్ మణికంఠ, గుడి వంశీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, ఉడుముల ధర్మారెడ్డి, గాదె మహేందర్ రెడ్డి, లింగాజి, మాళ్ల రాజు, అబ్బాస్ మియా, రంగోజు ఈశ్వరయ్య, పర్ష సిద్దేశ్, కొలిపాక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్.

మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 23-అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం పరిధిలో బిచ్య నాయక్ తండాలో తీజ్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ పండుగ జరుపుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, రావుల మురళి,బాలు, బండారు వెంకన్న,తండావాసులు,అక్క చెల్లెలు,  పాల్గొన్నారు



# కేటీఆర్‌కు నామకరణ ఆహ్వాన పత్రిక

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-23(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ మహిళా పట్టణ అధ్యక్షురాలు మెంగని బాల్ లక్ష్మి బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామ రావు (కేటీఆర్)ను హైదరాబాద్ లో ని తెలంగాణ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 27వ తేదిన  తన మనుమని నామకరణ మహోత్సవ కార్యక్రమం కు రమ్మని ఆహ్వాన పత్రిక అందచేసారు.వీరితో పాటు మెంగని స్వర్ణ లత ఉన్నారు



# మహిళల చిరునవ్వులతో, ప్రభుత్వం మనుగడ.

**మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ, భరోసా**
**అన్ని సంక్షేమ పథకాలు మహిళలకే**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 23 (అక్షరం న్యూస్)**

మహిళల చిరునవ్వుతోనే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ నందు 200 కోట్ల ఉచిత ప్రయాణాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు స్థానిక సంస్థల అదనపు విద్యాచందన, కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజే సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు మంది ఇప్పటివరకు ప్రయాణాలు సాగించారన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రయాణ చార్జీ రూపంలో 6680 కోట్లు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ, భరోసా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలను మహిళలకే రూపొందించిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 9 బస్సులు నడుపుతున్నారని తెలిపారు. మహిళలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ఏ సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు, 500 గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అన్ని మహిళలకే రూపొందించడం జరిగిందన్నారు. మహిళలకు ఇవ్వడం ద్వారా తమ కుటుంబాల అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం పరుచుకొని మహిళలను అభివృద్ధి చెందాలన్నారు. దేశంలోనే ప్రభుత్వం చేపడుతున్న పథకాలు తెలంగాణ మోడల్ గా ఉన్నాయన్నారు. కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో భాగంగా కొత్తగూడెం నుండి హైదరాబాద్, నాగపూర్ మరియు రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కొత్తగూడెం ప్రధాన నగరంగా రూపాంతరం చెందుతుందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారులతో పాటు విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మణుగూరు నుండి కిరండోల్ రైల్వే లైన్ నిర్మాణానికి మంజూరు కాగా పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు 16 కిలోమీటర్ల రైల్వే లైన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఒకప్పుడు నష్టాలలో ఉన్న ఆర్టీసీ సంస్థ ప్రభుత్వం ఏర్పడిన 18 నెల కాలంలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలతో 6680 కోట్ల రూపాయలు ఆదాయాన్ని గడించటం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొత్తగూడెం మరియు పాల్వంచలో నూతన బస్టాండ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడటం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఉపయోగపడుతున్నాయన్నారు . మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకొని మహిళలు ఉద్యోగాలకు, వైద్య అవసరాలకు, చదువుకోవడానికి ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుందని దీని ద్వారా ఆత్మస్థైర్యాన్ని ప్రభుత్వం నింపిందన్నారు. అనంతరం జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసిన మహిలా విద్యార్థులు, ప్రైవేట్ ఉద్యోగులకు మరియు లబ్ధి చేకూరిన మహిళల కు మంత్రి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ గారు బుధవారం గోదావరిఖని లక్ష్మీనగర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాలినడకన ప్రజల మధ్య తిరుగుతూ, రోడ్ల విస్తరణ, డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా మెరుగుదల తదితర పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "లక్ష్మీనగర్‌ను ఇతర ప్రాంతాలవారికి షాపింగ్ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రజల అవసరాలపై దృష్టి సారించి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోపం లేకుండా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభమయ్యాయి. మిగతా పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం," అని పేర్కొన్నారు. పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ని హర్షాతిరేకాలతో స్వాగతించారు. తమ కాలనీలో ఆయన స్వయంగా వచ్చి, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పలు వినతిపత్రాలను అందజేసి, సమస్యల పరిష్కారానికి ఆయన స్పందనపై నమ్మకం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కాలువ లింగస్వామి కొప్పుల శంకర్ ఓదెలు శంకర్ నాయక్ ముస్తఫా , స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధిక ధరలు తీసుకుంటే తాపీ మేస్త్రీలపై చర్యలు తీసుకోబడతాయి



**ఓదెల /పెద్దపల్లి జూలై 23 (అక్షరం న్యూస్ )**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లకు తాపీ మేస్త్రిలు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తాసిల్దార్ దిరాజ్ కుమార్ పేర్కొన్నారు

ఈ సందర్భంగా ఓదెల మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన తాపీ మేస్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ దిరాజ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం కోసం మండలంలో ఉన్న తాపీ మేస్త్రీలు సమన్వయంతోటి పనిచేయాలని ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రాకారం మాత్రమే పాటించాలని లబ్ధిదారుల దగ్గర అధిక రేటు వసూలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు కార్యక్రమంలో తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీ ఓ షబ్బీర్ భాష. హౌసింగ్ ఏఈ వసంత ఎస్సై దీకొండ రమేష్ తోపాటు మండలంలో ఉన్న తాపీ మేస్త్రులు పాల్గొన్నారు

# ఏటిసి కోర్సులతో యువతకు ఉపాధి భరోసా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**టాటా సంస్థ భాగస్వామ్యంతో సాంకేతిక నైపుణ్యాలలో శిక్షణ**
**ఖమ్మం ఐటిఐ లలో ఏటిసి కేంద్రం ఏర్పాటు**
**నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ**
**నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు**
**అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జూలై 23 (అక్షరం న్యూస్)**

ఏ.టి.సి. కోర్సులతో యువతకు ఉపాధి భరోసా లభిస్తుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలను ఏటిసి లుగా అప్ గ్రేడ్ చేసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, ఖమ్మం జిల్లాలో ఉన్న ఐటిఐ టేకులపల్లిలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఏటీసీ సెంటర్ లో నూతనంగా 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించగా, 128 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏటిసి. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో మన జిల్లాలో ఏటీసీ సెంటర్ లో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ లో 37 సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ లో 28 సీట్లు, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులలో 18 సీట్లు ఖాళీగా ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్)లో 22 సీట్లు, అడ్వాన్సుడ్ సి.ఎన్.సి. మిషనింగ్ టెక్నీషియన్ లో 13 సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 10 సీట్లు ఖాళీగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు.ప్రభుత్వ ఐటిఐ ఖమ్మం లో అడ్మిషన్ కొరకు %ట్ఱ. వశ్రీఖఅస్త్రుఖఉ.స్త్రశీజ. ఱఅ% అనే వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ తెలిపారు.నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు.కొంతమంది మహిళలు మధ్యలోనే చదువు మానేస్తున్నారని, డ్రాప్ ఔట్ స్టూడెంట్ లను గుర్తించి వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సులపై అవగాహన కల్పిస్తున్నామని, మహిళలకు సంబంధించి ఐటిఐ లో డ్రెస్ మేకింగ్, కంప్యూటర్, స్మార్ట్ అగ్రికల్చర్ లాంటి ఏడాది కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, కోర్సు కాల పరిమితి తక్కువగా ఉన్నందున చదువు మధ్యలో మానేసిన వారికి ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ కోర్సు అనంతరం రోబోటిక్ టెక్నీషియన్, డిజిటల్ మ్యానుఫ్యాక్చర్ ఇంజనీర్, ఆటోమేషన్, పారిశ్రామిక రంగాల్లో నైపుణ్య సిబ్బందిగా రాణించవచ్చని అన్నారు. మ్యానుఫ్యాక్చ రింగ్, ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్సు అనంతరం ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఔషధ, ఆహార శుద్ధి, రసాయన, వస్త్ర, చమురు శుద్ధి రంగాల్లో అవకాశాలు లభిస్తాయని, ఆటోమేషన్ టెక్నీషియన్, ప్రాసెస్ కంట్రోల్ ఇంజనీర్, నాణ్యత నియంత్రణ ఇన్స్పెక్టర్, రోబోటిక్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్ వంటి ఉద్యోగాలు అవకాశాలు ఉంటాయని తెలిపారు.ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్స్ చేతివృతులు, హస్తకళలు, ఆభరణాలు, వాచ్ మేకింగ్ ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమేషన్ తదితర రంగాల్లో ఉపాధి కల్పించే కోర్సు అని, మాస్టర్ క్రాఫ్స్ మాన్, డై మేకర్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్ మేకర్, జ్యువెలరీ ఫర్నిచర్ డిజైనర్ వంటి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్) కోర్సు అనంతరం మెకానికల్ డిజైనింగ్ ఇంజనీర్, వెరిఫికేషన్ ఇంజనీర్, సిఏటి టెక్నిషన్, ఎనలిస్ట్, వర్చువల్ టెస్టింగ్ ఇంజనీర్, ప్రొడక్షన్ డెవలప్మెంట్ ఇంజనీర్ గా అవకాశాలు ఉంటాయని తెలిపారు.అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్ కోర్సు అనంతరం సి.ఎన్.సి. మెషిన్ టెక్నీషియన్, ప్రోగ్రాం డిజైనర్, కోడ్ రైటర్, ప్రోడక్ట్ డిజైనర్ వంటి అవకాశాలున్నాయన్నారు. మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ కోడ్స్ అనంతరం ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ టెక్నీషియన్, ఈవి మెయింటెనెన్స్ ఇంజనీర్, సర్వీస్ సెంటర్ మేనేజర్ వంటి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఖమ్మం లోనే టేకులపల్లి ఐటిఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్లో 6 నూతన కోర్సులు, ఐటీఐ కోర్సుల ద్వారా భవిష్యత్తు ఉంటుందని యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి కేటీఆర్ గిఫ్ట్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -23(అక్షరం న్యూస్ )**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్‌డేను పురస్కరించుకొని ఏటా నిర్వహిస్తున్న 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమాలో భాగంగా ఇచ్చిన పిలపు మేరకు బుధవారం నాగారం కు చెందిన సాయినాథ్ గౌడ్ , కేటీఆర్ చేతుల మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంనకు చెందిన కొండని ఆశిష్ ( ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ విద్యార్థి ) కి ల్యాప్ ట్యాప్ అందచేసారు వారి స్నేహితుడు జితేందర్ రెడ్డి తో కలిసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోతుగల్ పాక్స్ చేర్మెన్ తన్నీరు బాపు రావు పాల్గొన్నారు

## లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి.

**రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం జూలై 23 (అక్షరం న్యూస్)**

లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలనిరాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రఘునాథపాలెం మండలం పరికలబోడు తండా గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించి, 3 కోట్ల రూపాయలతో పరికలబోడు తండా నుండి రఘునాథపాలెం చింతగుర్తి జి.పి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి క్రాస్ రోడ్ నుంచి పరికలబోడు, కొర్లపూడి క్రాస్ రోడ్డు నుంచి కొర్లపూడి తండా వరకు రోడ్ల నిర్మాణ పనులను నెలన్నర రోజులలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదల ఫోటో తీసుకుని వస్తే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు పేదలకు అందేలా చూడాలని మంత్రి తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు అడిగితే తప్పనిసరిగా మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. గతం నుంచి తనకు ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. గత ఖమ్మం అర్బన్ ప్రాంతాన్ని రఘునాథపాలెం మండలం ప్రత్యేకంగా తాను ఏర్పాటు చేశానని, 33 చెరువులకు ఎత్తిపోతల పథకం నుంచి నీరు తీసుకుని వచ్చానని, మిగిలిన ప్రాంతాలకు కూడా నీరు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. నాగార్జునసాగర్ నుంచి నీరు రేపు విడుదల చేస్తున్నామని అవసరమైన చెరువుకు నీరు మళ్లించే అవకాశం ఉందని అన్నారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. 10 కిలోమీటర్ల దూరంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, రైతుల పొలాల వద్దకే వచ్చి పంట కొనుగోలు చేస్తారని మంత్రి తెలిపారు.

పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి కోరారు. పిల్లలు మంచి చదువులు చదివేందుకు రఘునాథపాలెం మండలంలో అద్భుతమైన పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్వామినాథన్ సంస్థ ద్వారా పాఠశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను స్థానికంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు చదువుకొని ఉన్నత స్థితికి వెళ్తే మనం నిశ్చింతంగా ఉండవచ్చని అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే అతి పెద్ద ఆస్తి చదువు మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. పామాయిల్ పంటను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే దిశగా నిర్విరామ కృషి చేస్తున్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో నూతనంగా 3992 రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని, రఘునాథపాలెం మండలంలో 980 కుటుంబాలకు రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మంజూరైన నూతన రేషన్ కార్డులను గ్రామంలోని మహిళలకు అందజేశారు. అంతకుముందు మహిళలు కోలాటం, బంజార నృత్యం చేస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆత్మ కమిటీ చైర్మన్, పిఏసిఎస్ కమిటీ చైర్మన్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ సివిల్ జడ్జిగా అర్హత సాధించిన అశ్వినికి సన్మానం

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 23**

జూనియర్ సివిల్ జడ్జిగా అర్హత సాధించిన మండల కేంద్రానికి చెందిన నోముల అశ్వినిని టీడీపీ నాయకులు మండల కేంద్రంలో బుధవారం సన్మానించారు. అశ్విని హైదరాబాద్ లో ని ఎన్టీఆర్ ట్రస్టు కళాశాలలో చదువుకుని జూనియర్ సివిల్ జడ్జి స్థాయికి ఎదిగారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచ%శీ%ద్రయ్య, ఎడ్ల మల్లేష్, ఎండి.జహంగీర్, ఉమ్మగోని నర్సయ్య, కొంగరి నర్సింగరావు, అడ్డూరి శ్రీనివాస్, దశరథ, యాదగిరి,మదుసూదన్, శ్రీహరి, బుచ్చిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌టీపీసీ కార్మిక్ సంఘం ఆధ్వర్యంలో బీఎంఎస్ అవతరణ దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్‌టీపీసీ కార్మిక్ సంఘం-రామగుండం శాఖ ఆధ్వర్యంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం టౌన్షిప్ లోని బి ఎం ఎస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఎంఎస్ ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఎన్‌టీపీసీ ఉద్యోగులంతా పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం, వారి అభివృద్ధి మరియు సంక్షేమం కోసం బీఎంఎస్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ వేడుకలో ఎన్‌టీపీసీ కార్మిక్ సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు, కోశాధికారి చల్లా సత్యనారాయణ రెడ్డి, సలహాదారు గిరి, అఖిలభారత ఎన్‌టీపీసీ బీఎంఎస్ సమాఖ్య కార్యదర్శి జి. మహేష్ పాల్గొన్నారు. సుమారు 50 మంది వరకు ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.వేదికపై మాట్లాడిన నాయకులు బీఎంఎస్ సంస్థ యొక్క పాత్రను ప్రశంసిస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణలో దీని సేవలు విశేషమైనవని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఐక్యతతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

## ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద భారతీయ మజ్దూర్ సంఘ్ వ్యవస్థాపక దినోత్సవం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతీయ మజ్దూర్ సంఘ్ బి ఎం ఎస్ 70వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భం గా గురువారం ఎన్టిపిసి రెండవ లేబర్ గేటు వద్ద తెలంగాణ స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్ టి పి సి యూనిట్ అధ్యక్షులు బండారి కనకయ్య జెండా ఆవిష్కరించారు. ఎన్టిపిసిలో మొట్టమొదటిసారిగా లేబర్ గేటు వద్ద బి ఎం ఎస్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి కనకయ్య మాట్లాడుతూ ఎన్టిపిసి రామగుండంలో కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా బి ఎం ఎస్ అండగా ఉంటుందని అన్నారు. దేశవ్యాప్తంగా బిఎంఎస్ కార్మిక రంగంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. రామగుండంలో బిఎంఎస్ విస్తరణకు. కార్యకర్తలు నాయకులు కంకణం కట్టుకోవాలని సూచించారు. యూనిట్ ప్రధాన కార్యదర్శి గొల్లూరి పురుషోత్తం ఆధ్వర్యములో వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజు కుమార్,కోశాధికారి లెక్కల పవన్, ఆర్గనైజర్ కంద లోకనాథం ,డిప్యూటీ జనరల్ సెక్రటరీ హరి రాజీ రెడ్డి, సెక్రటరీ మేకల సదానందం సత్యనారాయణ పాల్గొన్నారు.అధిక సంఖ్యలో కార్మికులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## చిన్న చిన్న వర్షానికె భారీ వరద

**-భారీ వర్షాలు కురిస్తే విద్యార్థుల పరిస్థితి ఏంటో సింగరేణి వివరణ ఇవ్వాలి**

**-రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణ గుండా సింగరేణి నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువను వెంటనే నిలిపి వేయాలి**

**-బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 23 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నుండి సింగరేణి నిర్మిస్తున్న డ్రైనేజ్ పనులను వెంటనే నిలిపివేయాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నిన్న మొన్న కురిసిన ఈ తేలికపాటి వర్షానికే ఈ కాలువలోకి భారీగా నీరు చేరుకుంటుందని, ఇంకా రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే ఈ డ్రైనేజీ వాటర్ మరియు ఆ వరద నీరు కలిస్తే ఆ పాఠశాలలు చదువుకుంటున్న పిల్లల పరిస్థితి ఏంటో సింగరేణి యజమాన్యం ఆలోచన చేయాలని ఆయన హెచ్చరించారు, ఈ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ డ్రైనేజీ ఏర్పాటైతే తమ పిల్లల భవిష్యత్తు ఏంటో అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరుగుతున్న క్రమంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడితే పిల్లలు ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఈ యొక్క డ్రైనేజ్ పనులను పాఠశాల గుండా కాకుండా వేరే విధంగా దారి మళ్ళించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి పట్టణ అధ్యక్షుడు చిదురాల శివకుమార్ పాల్గొన్నారు.

## పదమ వర్ధంతిలో కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 23 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి తీగల మల్లక్క పదమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మల్లక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్. ఈ కార్యక్రమంలో తీగల లింగయ్య, తీగల కనకయ్య, తీగల అశోక్ ఆర్.ఎం.పి డాక్టర్ మండల అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, సూదుల ఐలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కండె పోశం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

**నూతన జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ ఎస్)తో**

# రైతులు పురుగుమందుల రిటైలర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారా..?

**వ్యవసాయ ఉత్పాదకత పెంచడంలో, తెలంగాణలో తెగుళ్ల నిర్ధారణ ఎలా ఉండబోతోంది?**

**రైతులకు అవగాహన కల్పించేందుకు, వివరాలు తెలుగు లో తెచ్చేందుకు చేపడుతున్న ప్రణాళికలు ఏంటి?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.**

**ఢిల్లీ/ 23 జూలై/ అక్షరం న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ ఎస్) ద్వారా రైతులు పురుగుమందుల రిటైలర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారా..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంచడంలో, తెలంగాణలో తెగుళ్ల నిర్ధారణ ఎలా ఉండబోతోంది అని, తెలంగాణలోని రైతులకు అవగాహన అవగాహన కల్పించేందుకు, వివరాలను స్థానిక భాషల్లో తెచ్చేందుకు చేపడుతున్న ప్రణాళికలు ఏంటి అని లిఖితపూర్వకంగా కోరారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 2024 ఆగస్టు 15న జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ఎస్) ప్రారంభమైంది. ఈ వ్యవస్థ తెగుళ్ల గుర్తింపు కోసం కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం ( ఏఐఎంఎల్) వంటి తాజా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తుంది. తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాలలోని రైతులకు 65 పంటలలో తెగుళ్ల నివారణ సలహాలను అందిస్తుంది. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ కూడా ఉన్నాయి. ఇప్పటికే..పత్తి, వరి, మొక్కజొన్న, మిరప, గోధుమ, సోయాబీన్, చెరకు, కంది, అరటి, దానిమ్మ, టమోటా, వంకాయ, మామిడి వంటి 31 ప్రధాన పంటలకు తెగులు నిర్వహణ సలహాలు జారీ చేయబడుతున్నాయి. రైతుల ప్రయోజనం కోసం ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, పంజాబీ మరియు ఒడియా అనే ఐదు భాషలలో 10,713 తెగులు నిర్వహణ సలహాలు జారీ చేయబడ్డాయి.కేంద్ర సమీకృత తెగులు నిర్వహణ కేంద్రాలు (సీపీఎంసీ), కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే), రాష్ట్ర వ్యవసాయ విభాగాల ద్వారా రైతులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు తెగులు గుర్తింపు, పురుగుమందుల వాడకం, అవగాహన కల్పించడానికి వివిధ శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది. ఇంకా, సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ (సీఐపీఎంసీ) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 32 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది.

తెలుగులో బుక్‌లెట్‌ను రైతులకు పంపిణీ చేశారు.



"రైతు నేస్తం" పేరిట కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహించింది, 1,034 రైతు వేదికల్లో ఎన్ పీ ఎస్ఎస్ శిక్షణ కార్యక్రమాలు ఇప్పటివరకు జరిగాయి.

## భారీ వర్షాల దృష్ట్యా గ్రామాలలో తగిన జాగ్రత్త చేపట్టాలి

**- ఎంపీడీవో బద్రి శైలజ రాణి**

**-రామగిరి మండలంలో పంచాయతీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం**



**రామగిరి,( పెద్దపల్లి జిల్లా) జూలై 23 అక్షరం న్యూస్:**

భారీ వర్షాల దృష్ట్యా గ్రామాలలో తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. బుధవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో నివసిస్తున్న ప్రజల భద్రతకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను వరద ముప్పు నుండి రక్షించేందుకు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీరు ఇళ్లలోకి చేరకుండా చూడడం, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అక్కడ నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, మోరాన్ని సకాలంలో సరఫరా చేయాలని, ఒక్కో ఇటుకను రూ.5.50 ధరకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలనలో భాగంగా వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తులను తక్షణమే పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడో, తహసీల్దార్ సుమన్, ఎంపీఓ ఉమేష్ తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**4,30,800 రూపాయల విలువగల ఆర్చరీ కాంపౌండ్ బో పంపిణీ**

**ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-23 అక్షరం న్యూస్‌బీ**

జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ కు 4,30,800 రూపాయల విలువ గల అంతర్జాతీయ స్టాండర్డ్ తో కూడిన కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన దానిపర్తి యశ్వంత్ ఆర్చరీలో పోటీలలో పాల్గొనేందుకు తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తుసేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 30 వేల 800 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థి భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారుడుగా ఎదగాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించాలని తద్వారా పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## వికారాబాద్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు అక్బర్,తేజ**





వికారాబాద్, జులై 23,అక్షరం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బంద్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ , జిల్లా ఉపాధ్యక్షుడు తేజ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల లో భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ బంద్ కు సహకరించిన ప్రైవేట్, గవర్నమెంట్ పాటశాల లు ,కళాశాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రెహాన్ సిద్దు , నరేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- సహాయం కోసం సంప్రదించాలి**

**-వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్**

**వికారాబాద్, జులై 23,అక్షరం న్యూస్:**



వికారాబాద్ జిల్లా లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రత ను నిర్ధారించడానికి జిల్లా కలెక్టరెట్ కార్యాలయం లో వర్షా పాతం కంట్రోల్ రూమ్ న ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.వర్షం కారణంగా ఆస్తి నష్టం, రోడ్లు ముసుకు పోవడం, ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా ఏవైనా పరిస్థితు లను ఎదుర్కొంటున్న యువత సహాయం కోసం వెంటనే కంట్రోల్ రూమును సంప్రదించాలని అయన కోరారు.కంట్రోల్ రూమ్ ను సంప్రదించు నెంబర్లు 08416-24213679950611 92పై తెలిపిన నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ కోరారు.జిల్లా యంత్రాంగం పరిస్థితి ని చురుకుగా పర్యవేక్షిస్తుందని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని,రెండు మూడు రోజుల్లో వర్షాల ప్రభావం వల్ల ప్రజలు జాగ్రత్త గా ఉండాలని, ప్రభుత్వం జారీ చేసిన భద్రత మార్గ దర్శకాలను పాటించాలని కలెక్టర్ సూచించారు.

## ఐ ఎన్ టి యు సి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ కోటేశ్వర్లు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఐ ఎన్ టి యు సి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖని కి చెందిన రాచకొండ కోటేశ్వర్లు ను ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా నియమించారు . ఈ మేరకు జారీ చేసిన నియామక పత్రాన్ని రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ చేతుల మీదుగా కోటేశ్వర్లు అందుకున్నారు. తనను ఈ ముఖ్యమైన పదవికి నియమించినందుకు గా ను జాతియ అధ్యక్షులు సంజీవరెడ్డి, బాబర్ సలీం భాష, భూమల చందర్ గుమ్మడి కుమారస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కోటేశ్వర్లకు పదవి రావడం పట్ల మాజీ కార్పొరేటర్ దుబాసి మల్లేష్ సంజీవ్ నర్సింగ్ మధు దీపక్ కిషోర్ శ్రావణ్ విజయ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రామగుండం కార్పొరేషన్‌లో ముఖ్యమైన ప్రదేశాల్లో పొదలు చెట్లు తొలగించిన సిబ్బంది



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పర్యాటక కేంద్రమైన రాముని గుండాల ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. పిచ్చి చెట్లు ,పొదలను తొలగించారు.పర్యాటక కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటకులను కోరారు.అంతకుముందు ఎయిట్ ఇంక్లైన్ కాలనీ లో రహదారి వె%శీ%బడి పిచ్చి చెట్లు, పొదలు తొలగించారు. జనగామ లో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, హెూమ్ కంపోస్టింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్వేత, ఆర్ పిలు ,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దు.

**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.**

**అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 జూలై /అక్షరం న్యూస్:**

ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## వాటర్ ఫాల్స్ అభివృద్ధికి ఆరు కోట్లు

### ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే కి ధన్యవాదములు కందుల అశోక్ సబ్బితం యూత్ కాంగ్రెస్ యువకులు



**పెద్దపల్లి రూరల్ 23 అక్షరం న్యూస్**

దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి సబితం వాటర్ ఫాల్స్ ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దాని ప్రస్తావన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఆధునికరణలోకి తెస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని సబితం గ్రామ యువకులు కందుల అశోక్ అన్నారు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సబితం వాటర్ ఫాల్స్ ని సందర్శించి దీని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి దీన్ని నియోజకవర్గంలోని అత్యద్భుతమైన వాటర్ ఫాల్స్ గా అభివృద్ధి చేస్తానని చెప్పిన మాట తప్పకుండా వాటర్ ఫాల్స్ అభివృద్ధికి 6 కోట్లు నిధులు కేటాయించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి రాష్ట్రస్థాయిలో ఒక మంచి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తానని హామీ ఇచ్చినందుకు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఒక పత్రిక ప్రకటనలు అశోక్ హర్షం వ్యక్తం చేశారు

# ఆగస్టులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం

**ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ రూపొందించాలి.. మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి ఎర్త్ యూనివర్సిటీ నిర్మాణం.. ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ, పీజీ కోర్సులు ప్రారంభం. జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే చారిత్రాత్మక అడుగు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /23 జూలై /అక్షరం న్యూస్ :**

ప్రపంచంలో గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాల్వంచలో బుధవారం యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి సంబంధించి నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కమిషనర్ కాలేజ్ %ఒ% టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన, కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రారంభానికి సంబంధించి అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. వివిధ శాఖల ఉన్నతాధికారుల సూచనలతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ప్రవేశపెట్టాల్సిన కోర్సులు, మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణం, నిధుల సమీకరణ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచే యూజీ మరియు పీజీ స్థాయిలో బిఎస్సీ జియాలజీ, బిఎస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఎమ్మెస్సీ జువాలజీ, ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలని, ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు సూచనలు ఇచ్చారు.రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, విదేశాలలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను సందర్శించి అభ్యాసం చేసి, అక్కడి అనుభవాల ఆధారంగా మౌలిక సదుపాయాలు, కోర్సుల రూపకల్పన చేయాలని నిర్ణయించారు. అంతేగాక, విద్యార్థులకు పరిశోధనలో ప్రోత్సాహం కల్పిస్తూ, ఉద్యోగ అవకాశాలు పొందేలా యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. దీనికోసం ఆర్ యు ఎస్ ఏ నిబంధనల ప్రకారం నిధుల సమీకరణ చేయాలని కూడా పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నత విద్యా రంగానికి సంబంధించిన కీలక అధికారులంతా సమావేశంలో పాల్గొని, ప్రపంచంలో మొట్టమొదటి ఎర్త్ సైన్స్‌కు ప్రత్యేకమైన యూనివర్సిటీ స్థాపనకు అవసరమైన చర్యలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రికి సమర్పించి, వారి ఆమోదంతో ఆగస్టులో యూనివర్సిటీ ప్రారంభోత్సవం నిర్వహి ంచనున్నట్లు వెల్లడించారు. ఉద్యమ కాలంలోనే ఈ యూనివర్సిటీకి సంబంధించిన సంకల్పం తీసుకున్నట్లు గుర్తు చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖనిజ సంపదకు కేంద్రంగా నిలుస్తుందని, జిల్లాలోని ఖనిజ వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. కలెక్టర్ ఇప్పటికే ఒక నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని, శాసనసభ్యుల సహకారంతో ప్రభుత్వం మద్దతు తీసుకురాగలిగామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జియాలజీ, భూవిజ్ఞానానికి సంబంధించిన విశ్వవిద్యాలయాలు ఉన్నా, పూర్తిగా ఎర్త్ సైన్స్‌కు అంకితమైన విశ్వవిద్యాలయం ఇదే మొదటిదని స్పష్టమైంది.అత్యున్నత స్థాయికి ఈ విశ్వవిద్యాలయం ఎదగాలంటే, యోగితా రాణా లాంటి అనుభవజ్ఞులైన అధికారుల పర్యవేక్షణ ఎంతో కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన 300 ఎకరాల భూమిలో, మూడు సంవత్సరాలలో శాశ్వత భవనాలు, అవసరమైన వసతులతో కూడిన యూనివర్సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు.అంతిమంగా, ముఖ్యమంత్రి ఆలోచన మేరకు భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి పేరుతో ఈ విశ్వవిద్యాలయాన్ని "డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ"గా నామకరణం చేయాలని మంత్రివర్గం ఆమోదించిన విషయాన్ని మంత్రి తెలియజేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. జిల్లాలో ఎర్త్ సైన్సీ యూనివర్సిటీ ప్రారంభించడం జిల్లా అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. జిల్లా, రాష్ట్ర, మరియు దేశంలోని విద్యార్థులకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా వారి యొక్క విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి మరియు మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించటానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ.ఈ విద్యా సంవత్సరం నుంచి యూజీమరియు పీజీ కోర్సులలో ప్రవేశాలు మొదలవుతాయని, రాబోయే మూడు సంవత్సరాలలో విశ్వవిద్యాలయంలో కావలసిన అన్ని కోర్సులు ప్రవేశపెడతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు భూమిపై అవగాహన, భూమికి సంబంధించి అన్ని పరిశోధనలకు సంబంధించిన అన్ని కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు సౌకర్యాలు, వివిధ రకాల కోర్సులు తదితర సదుపాయాలు కల్పనకు వివిధ దేశాల విశ్వవిద్యాలయాల సమన్వయంతో రూపొందిస్తామన్నారు. దీనికిగాను మూడు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆ కమిటీల ద్వారా ఏ కోర్సులు ప్రవేశపెట్టాలి, ఉపాధ్యాయులు నియామకం వంటి వాటిపై నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.కమిషనర్ కాలేజ్ – టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన మాట్లాడుతూ.డాక్టర్ మన్మోహన్ సింగ్ వంటి గొప్ప వ్యక్తి పేరు మీద ఏర్పాటైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభించటం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. రాముడు కాలు మోపిన ఈ భూమిలో అద్భుతమైన యూనివర్సిటీ స్థాపించడంలో దేశంలోనే వివిధ రంగాలలో నిపుణులను కమిటీలో సభ్యులుగా చేయడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తిస్థాయి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు కృషి చేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. ప్రపంచంలోనే జియో లాజికల్ మ్యూజియం గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉందని అన్నారు. జిల్లాలో అద్భుతమైన కనీస సంపద, గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నటువంటి ఈ జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులు తో పాటు పాటు దేశంలోని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తాను కూడా ఒక మారుమూల ప్రాంతం నుండి ఐఐటి చదివి ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనలో పాలుపంచుకోవడం ఎంతో గర్వ కారణంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇల్లందు క్రాస్ రోడ్ లోపల టూరిజం హెూటల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూరిజం హెూటల్ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేయాలని., ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం మరియు టూరిజం హెూటల్ ను ప్రారంభించే విధంగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టూరిజం హెూటల్ ఆవరణలో ఆకర్షణీయంగా మొక్కల పెంపకం సుందరీకరణ పనులు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ యూనివర్సిటీ, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వైస్ ఛాన్సర్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ శ్రీ రామ్ వెంకటేష్ సెక్రటరీ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ వి. రామచంద్రన్ రిజిస్ట్రార్ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైనెస్ యూనివర్సిటీ, శ్రీమతి సౌందర్య జోసెఫ్ రూసా ప్రతినిధి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శుద్ధతో చదివి అత్యుత్తమ ర్యాంకులు సాధించుకోవాలి



**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 23 అక్షరం న్యూస్:**

ప్రతి విద్యార్థి పదవ తరగతిలో శ్రద్ధగా చదివి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ బోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గణిత ప్రయోగ శాల,పాఠశాల గ్రంథాలయములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు.కమాన్ పూర్ మండల సందర్శనలో భాగంగా, బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, భవిత కేంద్రం, మరియు ఉన్నత పాఠశాలలను సందర్శించి, ఆవరణలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. ఐఎఫ్పి ప్యానల్ ద్వారా ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి,, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని హితవు పలికారు.

ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాల మరియు పాఠశాల గ్రంథాలయములను ప్రారంభించారు. గణిత ప్రయోగశాలలోని వివిధ పరికరాల పనితీరును, వాటి ప్రాముఖ్యతను.. గణిత ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొని ప్రశంసించారు. గ్రంథాలయమును

సందర్శించి ,వివిధ రకాల పుస్తకాలను గమనించి, గ్రంథాలయ ఆధునికీకరణ కోసం లేటెస్ట్ బుక్స్ పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు ఇల్లందుల విజయ్ కుమార్ గణిత ఉపాధ్యాయులు మల్లేశ్వర్ రావు, తెలుగు ఉపాధ్యాయులు, భరత్ కుమార్, రమేష్, రాజేశ్వర్ రావు, సతీష్, శంకర్, రజనివందన, రజిత కుమారి, నంబయ్య, ఖలీక్, రేణుక, స్రవంతి, ఈశ్వరయ్య,లు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారిణి స్ఫూర్తి కి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన భగవతి యూత్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సమాజ సేవ చేయడం, పేదలకు సహాయం చేయడంలో భగవతి యూత్ బాధ్యతగా భావిస్తున్నదని భగవతి యూత్ అధ్యక్షులు కంకటి రవి గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్ తెలిపారు. ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనికి చెందిన విద్యార్థిని కుమ్మరి స్ఫూర్తి ప్రధాయని క్రికెట్ క్రీడాకారిణికి ఎన్టిపిసి కృష్ణ నగర్ కు చెందిన శ్రీ భగవతి యూత్ సభ్యులు బుదవారం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ. సందర్భంగా భగవతి యూత్ సభ్యులు మాట్లాడుతూ ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన కుమ్మరి మహేందర్ – స్వప్న దంపతుల కూతురు స్ఫూర్తి ప్రధాయని క్రికెట్ క్రీడ పట్ల ఉన్న ఆసక్తితో చిన్నతనం నుండే క్రికెట్ లో రాణిస్తూ వస్తుందని తెలిపారు. 7వ తరగతిలోనే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో రాణించి హైదరాబాద్ లో కోచింగ్ తీసుకుంటున్న స్ఫూర్తి ప్రదాయని రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకున్నారు. స్ఫూర్తి ప్రధాయిని కి భగవతి యూత్ అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవతీ అధ్యక్షులు కంకటి రవి గౌడ్, పైడ సాయి, రాంపల్లి శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, మాచిడి మహేందర్ గౌడ్, రాగిడి హరీష్ రెడ్డి, బుద్దె సతీష్, బత్తిని శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 23 అక్షరం న్యూస్ :**



రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 164 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 88 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 22 మంది ఉద్యోగులు హాజరై, 12 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం. రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య పాల్గొన్నారు.

# మహా లక్ష్మి పథకం -మహిళల గౌరవానికి దారి చూపిన చారిత్రాత్మక విజయం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహాలక్ష్మి పథకం ద్వారా రెండు వందల కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్భంగా గురువారం గోదావరిఖని బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం మహిళలకు గౌరవాన్ని, ఆర్థిక భద్రతను, స్వేచ్ఛను అందించిన ప్రజాకల్పనగా నిలిచిందని పేర్కొన్నారు.మహా లక్ష్మి పథకం అమలులో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, రూ.6680 కోట్ల ప్రయాణ చార్జీలు ప్రభుత్వమే భరిస్తోందని వెల్లడించారు. లక్షలాది మహిళలు ప్రయోజనం పొందిన ఈ పథకం వారి జీవన విధానాన్ని మార్చేలా పనిచేసిందని అన్నారు.ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, ఆర్టీసీ సేవా సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మహిళలకు భద్రతతో కూడిన ప్రయాణాన్ని అందించడంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి గౌ. భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి గౌ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని తన సంకల్పాన్ని ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ పునరుద్ఘాటించారు.సందర్భంగా సేవలందించిన ఉత్తమ కార్మికులను ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, డిపో మేనేజర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి కాల్వ లింగస్వామి కొలిపాక సుజాత తిప్పారావు శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్టీసీ అధికారులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

# మహిళల చిరునవ్వులతో, ప్రభుత్వం మనుగడ.

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా.

## అన్ని సంక్షేమ పథకాలు మహిళలకే. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /23 జూలై /అక్షరం న్యూస్ :**

మహిళల చిరునవ్వుతోనే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ నందు 200 కోట్ల ఉచిత ప్రయాణాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు మరియు స్థానిక సంస్థల అదనపు విద్యాచందన మరియు కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజే సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు మంది ఇప్పటివరకు ప్రయాణాలు సాగించారన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రయాణ చార్జీ రూపంలో 6680 కోట్లు ఆదా అయ్యాయి అని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలను మహిళలకే రూపొందించింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 9 బస్సులు నడుపుతున్నారు అని తెలిపారు. మహిళలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ఏ సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు, 500 గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అన్ని మహిళలకే రూపొందించడం జరిగిందన్నారు. మహిళలకు ఇవ్వడం ద్వారా తమ కుటుంబాల అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం పరుచుకొని మహిళలను అభివృద్ధి చెందాలన్నారు. దేశంలోనే ప్రభుత్వం చేపడుతున్న పథకాలు తెలంగాణ మోడల్ గా ఉన్నాయన్నారు. కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో భాగంగా కొత్తగూడెం నుండి హైదరాబాద్, నాగపూర్ మరియు రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కొత్తగూడెం ప్రధాన నగరంగా రూపాంతరం చెందుతుందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారులతో పాటు విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మణుగూరు నుండి కిరండోల్ రైల్వే లైన్ నిర్మాణానికి మంజూరు కాగా పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు 16 కిలోమీటర్ల రైల్వే లైన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఒకప్పుడు నష్టాలలో ఉన్న ఆర్టీసీ సంస్థ ప్రభుత్వం ఏర్పడిన 18 నెల కాలంలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలతో 6680 కోట్ల రూపాయలు ఆదాయాన్ని గడించటం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొత్తగూడెం మరియు పాల్వంచలో నూతన బస్టాండ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడటం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఉపయోగపడుతున్నాయి అన్నారు . మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకొని మహిళలు ఉద్యోగాలకు, వైద్య అవసరాలకు, చదువుకోవడానికి ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుందని దీని ద్వారా ఆత్మస్థైర్యాన్ని ప్రభుత్వం నింపిందన్నారు. అనంతరం జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసిన మహిలా విద్యార్థులు, ప్రైవేట్ ఉద్యోగులకు మరియు లబ్ధి చేకూరిన మహిళల కు మంత్రి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాణాలు హరిస్తున్న గడ్డి మందుపై నిషేధం విధించాలి

### తెలంగాణ రాష్ట్రంలో క్షణికావేశంలో పారాక్వాట్ తాగి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది

### లోక్ సభలో 377 నిబంధన కింద ప్రస్తావించిన.

### ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.



**ఢిల్లీ /23 జూలై /అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో పంటల సాగులో కలుపు నివారణకు వినియోగించే అత్యంత విషపూరితమైన పారాక్వాట్ అనే గడ్డి మందును క్షణికావేశంలో తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని.. కేంద్ర ప్రభుత్వం దీనిని నిషేధించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. బుధవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. వైద్య చికిత్సలో విరుగుడు లేక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోతున్న రైతులు, వ్యవసాయ కూలీలు, యువకుల సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 60కి పైగా దేశాల్లో నిషేధం పారాక్వాట్ పై 60 కి పైగా దేశాలు నిషేధం విధించాయని తెలిపారు. దీని వినియోగంతో పర్యావరణానికి కూడా ముప్పు పొంచి ఉందని, గోధుమలు, పప్పు ధాన్యాలు వంటి ప్రధాన పంటల్లో ఈ గడ్డి మందు అవశేషాలు గుర్తించారని, ప్రజల ఆరోగ్యానికి కూడా హాని పొంచి ఉందని పేర్కొన్నారు. పారాక్వాట్ కు ప్రత్యామ్నాయ మందును అందుబాటులోకి తెచ్చి.. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని..ఈ సందర్భంగా కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కోరారు. గడ్డి మందు నిషేధంపై కేంద్రం తీసుకునే నిర్ణయాత్మక చర్య మన వ్యవసాయాన్ని, సమాజ గౌరవాన్ని నిలబెడతాయని ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు.

# మైనర్ కుతురును కొట్టిన తండ్రి పై కేసు నమోదు..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బుర్గంపాడు/ 23 జులై /అక్షరం న్యూస్ : బుర్గంపాడు మండల సారాపాక గ్రామంలో మైనర్ బాలిక (8) ను తండ్రి అయిన మిర్యాల రమేష్ కొట్టుతున్నడని టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు ఆధారం గా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాలతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ బానోత్ సందీప్, కేస్ వర్కర్ జి. భవాని, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యునిట్ పివో యన్.ఐ.సి. అదూరి శేషయ్య, అవుట్ రీచ్ వర్కర్ యస్. లతా, ఐసిడిఎస్ సుపర్ వైజర్ సక్కుబాయి తదితరులు బుర్గంపాడు, సారాపాక లోని బాలిక ఇంటికి రెస్కు కు వెళ్లి చేయగా బాలిక తన తల్లి తో కలిసి తన అమ్మమ్మ ఇంటికి కురివి వెళ్లినట్టు తెలిసింది. బాలిక తో విడియో కాల్ లో మాట్లాడిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా జరిగిన విషయం తెలుసుకుని, బాలిక తండ్రి పై పోలీస్ కేసు నమోదు కు ఆదేశాలు ఇచ్చారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాలతో సుపర్ వైజర్ సక్కుబాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బుర్గంపాడు మేడ ప్రసాద్ ఫిర్యాదు స్వీకరించి క్రైమ్ నెంబర్ 206/2025 క్రింద యఫ్.ఐ.ఆర్. నమోదు చేశారని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలను ఎవరైన కొట్టిన, చైల్డ్ మ్యారేజ్లు చేసిన, చైల్డ్ లేబర్ గా పని చేయిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు కాల్ చేసి ఫిర్యాదు చేయలని, కాలర్ యొక్క వివరాలు పూర్తిగా గోప్యంగా వుంచబడుతాయని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం బాధాకరం.

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**మహబూబాబాద్/కేసముద్రం/జూలై 23-అక్షరం న్యూస్ :**

-విద్యారంగ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ అన్నారు. బుధవారం కేసముద్రం మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల,కల్వల టీఎస్ పాఠశాలలను తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని,ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్న వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి అనే వాళ్ళు ఉండాలి కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖ విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో,ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మూత బడిన ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఓపెన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు,రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు పర్యవేక్షించాలని, పెండింగ్లో ఉన్నటువంటి మిస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ముదురకోల అనిల్,పవన్ కళ్యాణ్,తోట విగ్నేష్,నిరుటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రా చారికి దాశరథి కవి పురస్కారం



**ఓదెల/ పెద్దపల్లి జూలై 23(అక్షరం న్యూస్ )**

ఓదెల కవి చిత్రకారుడు బ్రాహ్మండ్ల పల్లి రవీంద్ర చారి కి దాశరథి కవి పురస్కారం అవార్డును కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా అందుకున్నారు వివరాల్లోకి వెళితేతెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో అభ్యుదయ కవితా చక్రవర్తి మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలలో హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వాహకులు 30 మంది కవులతో కవి సమ్మేళనం నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత , మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల కుమారుడు లక్ష్మణ్ ,విశిష్ట అతిథిగా కే శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయులు హాజరైనారు కవి సమ్మేళనంలో ఓదెల మండల కేంద్రానికి చెందిన చిత్రకారులు యువకవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి 'తెలంగాణ అగ్ని కణం' అనే కవిత చదివి వినిపించగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా శాలువా కప్పి , కవి పురస్కారం షీల్డ్ అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికకు దగ్గరైన దాశరథి రాయపడని కావ్యం తెలంగాణ మొట్టమొదటిసారిగా తెలంగాణ తల్లి అన్నది దాశరథి ఒక్కరే అని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ తెలంగాణ గంధపు చెట్టు లాంటిదని, ప్రజాస్వామ్యంలో ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వాళ్ళు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మంగి వేణుగోపాల్, కాంచనపల్లి, గణపురం దేవేందర్, రంగు నవీన్ చారి, కవి చమన్, కవులు,కవయిత్రులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను ఆదుకోండి... గత ఏడాది లాభాలను ప్రకటించండి

### ... టీబీజీకేఎస్ ఇంచార్జ్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సంస్థలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి, టీబీజీకేఎస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రతినిధి బృందం చేసిన విజ్ఞప్తికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సానుకూలంగా స్పందించారు. బుధవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డులో హయ్యర్ సెంటర్ కు రిఫరల్ కాబడిన రోగులను అన్ ఫిట్ చేయకపోవడం, విధులకు అనుమతించకపోవడం వలన ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ కు వివరించారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాలల్లో బిపి, షుగర్ తో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు ప్రారంభించడానికి తక్షణమే కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో అవసరమైన యంత్రాలను తక్షణమే కొనుగోలు చేసి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుకు కృషి చేయాలని అన్నారు.. పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ మునుగడకు అభివృద్ధికి దోహదపడే పలు ఇతర రంగాలపై దృష్టి పెడుతున్నట్లు సింగరేణి సిఎండి వివరించారు. కార్మిక సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే ఉత్పాదకత పెంచుకోవాలని వివరించారు. గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే వాటా చెల్లించాలని ప్రతిపాదించగా ఆయన గతం కంటే ఎక్కువ లాభాలే వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, పుట్ట మధు, కోరు కంటి చందర్, దుర్గం చిన్నయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి పాల్గొన్నారు.

# టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారా?




జీవిత లక్ష్యాలను సాధించే క్రమంలో డబ్బును ఎలా వినియోగించాలనే ప్రణాళిక చాలా కీలకం. ఈ క్రమంలో ప్రతిఒక్కరి ప్రణాళికలో ఉండాల్సింది జీవిత బీమా.మనపై ఆధారపడిన వారికి ఆర్థిక రక్షణ కల్పించే ఏర్పాటు చేయడం మన బాధ్యత. అందుకే, సరైన టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ఎంచుకోవడం చాలా ముఖ్యం. మరి ఇలాంటి పాలసీలను తీసుకునేటప్పుడు కొన్ని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవేంటో చూద్దాం..మీ బాధ్యతలకు సరిపోయేలా..టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు మీ ఆర్థిక బాధ్యతలను ఒకసారి క్షుణ్ణంగా సమీక్షించుకోవాలి. రుణాలు, కుటుంబ ఖర్చులు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాల వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. కుటుంబంలో ఆర్జించే వ్యక్తికి అనుకోకుండా ఏదైనా జరిగితే.. ఇతర సభ్యులకు ఆర్థిక భోరసా ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలో ద్రవ్యోల్బణాన్ని కూడా లెక్కలోకి తీసుకొని.. ఎంత మొత్తమైతే కుటుంబ బాధ్యతలకు సరిపోతుందో చూసుకోవాలి. పాలసీ కవర్ ఆ మొత్తానికి సరిపోయేంత ఉండాలి.నిబంధనలను అర్థం చేసుకోవాలి..పాలసీ పత్రాలను లోతుగా చదివి అర్థం చేసుకోవాలి. అందులోని నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన ఉండాలి. ఏయే సందర్భాల్లో పాలసీ క్లెయిమ్‌ను తిరస్కరిస్తారో కూడా తెలుసుకోవాలి. అలాగే క్లెయిం సెటిల్‌మెంట్ ప్రక్రియ, ప్రీమియం చెల్లింపుల వ్యవధి, పాలసీ కాలపరిమితి వంటి కీలక అంశాలను కచ్చితంగా అడిగి తెలుసుకోవాలి. ఎలాంటి సందేహాలున్నా ముందే నివృత్తి చేసుకోవాలి.మంచి బీమా సంస్థ..మంచి బీమా సంస్థను ఎంచుకోవడం చాలా కీలకం. మార్కెట్‌లో పేరున్న పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలను ఎంచుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తుంటారు. క్లెయిం సెటిల్‌మెంట్ రేషియో, కస్టమర్ల రివ్యూల వంటి ఆధారంగా కంపెనీని సెలెక్ట్ చేసుకోవచ్చు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించే వాటికే ప్రాధాన్యం ఇవ్వాలి.ప్రీమియం, ప్రయోజనాలు.. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న కంపెనీల్లో మెరుగైన ప్రీమియం, ప్రయోజనాలు ఇస్తున్న కంపెనీలేవో తెలుసుకోవాలి. అందుకోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేయొచ్చు. అయితే, తక్కువ ప్రీమియం ఉంది కదా అని ఏదో ఒక కంపెనీని ఎంచుకోవడం సరికాదు. తక్కువ ప్రీమియం ఉన్నంత మాత్రాన అది మీకు సరిపోతుందని చెప్పడానికి వీల్లేదు. రైడర్ల వంటి అదనపు ప్రయోజనాలు ఉండేలా చూసుకోవాలి. ప్రీమియం అందుబాటులో ఉండడంతో పాటు మీ అవసరాలన్నింటికీ సరిపోయేలా పాలసీ సమగ్రంగా ఉండడం చాలా ముఖ్యం.

**సరైన సమాచారం ఇవ్వాలి..**

పాలసీ తీసుకునేటప్పుడు కంపెనీకి సరైన సమాచారం ఇవ్వడం చాలా కీలకం. ఏదైనా దాచారంటే క్లెయిం సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఆరోగ్య సమస్యలు, అలవాట్లు సహా సంబంధిత సమాచారమంతా అందజేయాలి. పాలసీ తీసుకునేటప్పుడు నిజాయతీగా ఉండడం అవసరం.రైడర్లతో సమగ్రత..టర్మ్ ఇన్సూరెన్స్ సమగ్రంగా ఉంటుందనే గ్యారంటీ లేదు. కచ్చితంగా రైడర్లను జత చేసుకోవాల్సి రావొచ్చు. క్రిటికల్ ఇల్‌నెస్, యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్, శాశ్వత అంగవైకల్యం సమయంలో ప్రీమియంలో రాయితీ వంటి అదనపు రైడర్లను జత చేసుకుంటే పాలసీ సమగ్రంగా ఉంటుంది.అప్పుడప్పుడూ సమీక్షించండి..జీవితం ముందుకు వెళ్తున్న కొద్దీ అవసరాలు, లక్ష్యాలు, ఆదాయం మారుతుంటాయి. అందుకే టర్మ్ పాలసీని అప్పుడప్పుడు సమీక్షించుకోవాలి. మీ అవసరానికి అనుగుణంగా ఉందో.. లేదో.. చూసుకోవాలి. లేదనుకుంటే తగిన మార్పులు చేసుకోవాలి. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కంపెనీలు సైతం పాలసీల్లో కొత్త ఫీచర్లను తీసుకొస్తుంటాయి. వాటిని తెలుసుకుంటూ ఉండాలి. మీకు అవసరమనుకుంటే వెంటనే వాటిని మీ పాలసీకి జత చేసుకోవాలి. టర్మ్ ఇన్సూరెన్స్‌ని కొనుగోలు చేసేటప్పుడు ఈ ఏడు అంశాలను పరిగణనలోకి తీసుకోండి. తద్వారా మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే దిశగా మెరుగైన పాలసీని ఎంచుకునేందుకు అవకాశం ఉంటుంది.




## 3డీ వీడియో షూట్.. జర్నల్ యాప్‌తో కొత్త అప్‌డేట్



ఐఓఎస్ 17.1.2ను అప్‌డేట్ చేసుకొని కనీసం రెండు వారాలు గడవలేదు. అప్పుడే యాపిల్ 17.2ను విడుదల చేసింది.ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా దీన్ని తీసుకురావడం గమనార్హం. అయితే, ఈ అప్‌డేట్ మాత్రం సర్‌ప్రైజ్ ఏమీ కాదు. గత కొన్ని రోజులుగా బీటా రిలీజ్‌లు వస్తూనే ఉన్నాయి. కానీ, అనుకున్న దాని కంటే ముందు తీసుకురావడమే ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఏయే ఫోన్లకు..సెప్టెంబర్‌లో ఐఓఎస్ 17 అప్‌డేట్ విడుదలైంది. దీని తరహాలోనే తాజాగా తీసుకొచ్చిన 17.2 సైతం 2018, ఆ తర్వాత విడుదలైన ఐఫోన్లన్నింటికీ వర్తిస్తుంది. అంటే ఐఫోన్ ఎక్స్‌ఎస్, ఐఫోన్ 11, ఐఫోన్ 12, ఐఫోన్ 13, ఐఫోన్ 14, ఐఫోన్ 15 సిరీస్‌లన్నింటిలోనూ కొత్త అప్‌డేట్ పనిచేస్తుంది. ఐఫోన్ ఎస్‌ఈ సెకండ్, థర్డ్ జనరేషన్ మోడల్స్‌లోనూ 17.2ను అప్‌డేట్ చేసుకోవచ్చు.ఎలా చేసుకోవాలి..ఐఫోన్ సెట్టింగ్స్ యాప్‌లోకి వెళ్లి జనరల్‌పై క్లిక్ చేయాలి. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను ఎంచుకోవాలి. ఆటోమేటిక్ అప్‌డేట్స్‌ను ఆన్ చేస్తే కొత్త అప్‌డేట్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి డౌన్‌లోడ్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. పూర్తయిన తర్వాత ఇన్‌స్టాల్‌పై క్లిక్ చేస్తే మీ ఐఫోన్ కొత్త ఓఎస్‌తో సిద్ధమైపోతుంది.కీలక మార్పులివే..బగ్ ఫిక్స్‌లు, సెక్యూరిటీ ప్యాచ్‌లతో వచ్చిన గత కొన్ని అప్‌డేట్లతో పోలిస్తే 17.2లో కొత్త ఫీచర్లు చాలా ఉన్నాయి.కొత్త అప్‌డేట్లలో జర్నల్ యాప్ చెప్పుకోదగినది. ఎప్పటికప్పుడు మీకు నచ్చిన నోట్స్‌ను రాసుకొనేలా.. పైగా కేవలం యూజర్లకు మాత్రమే కనిపించేలా దీన్ని రూపొందించారు.మరో ఆసక్తికరమైన ఫీచర్ స్పేషియల్ వీడియో షూటింగ్. ఈ ఫీచర్‌ను ఉపయోగించి షూట్ చేసిన వీడియోలను '3డీ'లో చూడొచ్చు. ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్‌లో మాత్రమే ఇది పనిచేస్తుంది. యాపిల్ తీసుకురానున్న కొత్త ప్రోడక్ట్ 'విజన్ ప్రో హెడ్‌సెట్'కు అనుగుణంగా ఈ స్పేషియల్ వీడియో షూట్ ఫీచర్‌ను రూపొందించినట్లు స్పష్టమవుతోంది.ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్‌లో ఇచ్చిన యాక్షన్ బటన్‌కూ కొత్త ఫీచర్‌ను జత చేశారు. ఇకపై దీన్ని ట్రాన్స్‌లేట్ కోసమూ వాడుకోవచ్చు. ఫలితంగా ప్రత్యేకంగా యాప్ తెరవకుండానే విదేశీ భాషల్లో సంభాషణలు కొనసాగించొచ్చు.మెసేజెస్ యాప్‌లో స్టిక్కర్, మెమోజీ సహా కొన్ని కీలక అప్‌డేట్లను ఇచ్చారు.పది రోజుల వాతావరణ పరిస్థితులు.. వర్షం వచ్చే అవకాశం ఉంటే.. ఎంత మేర కురవొచ్చు వంటి వివరాలు తెలుసుకునేలా వెదర్ యాప్‌ను అప్‌డేట్ చేశారు. వీటితో పాటు ఎయిర్‌డ్రాప్, యాపిల్ మ్యూజిక్, డిజిటల్ క్లాక్, కీబోర్డ్ వంటి వాటిలోనూ కీలక మార్పులు చేశారు. ఎప్పటిలాగే కొన్ని సెక్యూరిటీ అప్‌డేట్లను కూడా ఇచ్చారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## శొంఠి లేదా అల్లం చలికాలంలో ఏది తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమో తెలుసుకోండి



అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మీకు తెలిసి ఉండాలి, అయితే పొడి మరియు తాజా అల్లం మధ్య తేడా ఏమిటో మీకు తెలుసా?ఎండు అల్లం లేదా శొంఠి మరియు తాజా అల్లం రెండింటినీ శీతాకాలంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. తాజా మరియు పొడి అల్లం ఆహారం, టీ మరియు శీతాకాలపు లడ్డూలలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఈ రెండు రకాల అల్లం అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు ఆహారంలో చేర్చుకోవాలి. కొంతమంది తాజా అల్లం ఎక్కువగా ఉపయోగిస్తే, మరికొంత మంది ఎండు అల్లం(శొంఠి)ని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ రెండింటిలో ఏది ఉపయోగించడం మంచిదని మీరు కూడా ఆలోచిస్తుంటే, మీ గందరగోళాన్ని ఇప్పుడే క్లియర్ చేసుకోండి.అల్లం గురించి అందరికీ తెలిసిందే. ఇది ఏడాది పొడవునా ఇళ్లలో ఉపయోగించబడుతుంది. ఫ్రెష్ అనేది అల్లం మొక్క యొక్క మూలాన్ని సూచిస్తుంది, అది ఏ విధంగానూ ఎండబెట్టబడదు లేదా ప్రాసెస్ చేయబడదు. ఇది సాధారణంగా అల్లం టీని తయారు చేయడానికి లేదా దాని ఆరోగ్య ప్రయోజనాల కోసం గ్రేవీస్ లేదా స్మూతీస్‌లో చేర్చడానికి కూడా ఉపయోగిస్తారు.కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో అల్లం సహాయపడుతుంది. అల్లం కడుపులో గ్యాస్, అజీర్ణం మరియు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.అల్లం తీసుకోవడం వల్ల వికారం లేదా వాంతులు వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.అల్లంలో ఉండే లక్షణాలు జలుబు, దగ్గు మరియు జలుబు వంటి సమస్యలకు చికిత్స చేయడంలో కూడా సహాయపడతాయి.అల్లం కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది.ఆర్థరైటిస్‌లో అల్లం కూడా చాలా మేలు చేస్తుందని రుజువు చేస్తుంది.డయాబెటిక్ రోగులకు అల్లం రసం ప్రయోజనకరంగా ఉంటుంది. అల్లం రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది.మరోవైపు, పొడి అల్లం లేదా గ్రౌండ్ అల్లం, తాజా అల్లం రూట్‌ను ఎండబెట్టి మెత్తగా పొడిగా చేసి తయారు చేస్తారు. ఇది తాజా అల్లం కంటే తేలికపాటి పసుపు రంగు మరియు మరింత తీవ్రమైన రుచిని కలిగి ఉంటుంది. డ్రై అల్లం తరచుగా సాంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగించబడుతుంది. చలికాలంలో శరీరానికి కావలసిన వంటలు మరియు స్వీట్లలో కూడా పొడి అల్లం ఉపయోగించబడుతుంది. ఎండు అల్లం స్వభావం చాలా వేడిగా ఉంటుంది. అందువలన, ఇది తరచుగా శీతాకాలంలో ఉపయోగించవచ్చు. పొడి అల్లం టీ లేదా కూరగాయలు మొదలైన వాటికి జోడించడం ద్వారా తినవచ్చు.జలుబు మరియు దగ్గు చికిత్సలో పొడి అల్లం ప్రయోజనకరంగా ఉంటుంది.ఎండిన అల్లం గొంతు నొప్పిని నయం చేయడానికి కూడా ఉపయోగించవచ్చు.ఎండు అల్లం కీళ్ల నొప్పులకు ఆయుర్వేద ఔషధంగా కూడా ఉపయోగించబడుతుంది.పొడి అల్లం తీసుకోవడం వల్ల మీకు తాజాదనం మరియు శక్తి లభిస్తుంది. చలికాలంలో మీ ఆహారంలో ఎండు అల్లం చేర్చుకోవడం వల్ల మీ శరీరం చురుకుగా ఉంటుంది.

## ఒక చపాతీలో ఎంత ప్రోటీన్ ఉంటుందో తెలుసా?

### - చపాతీ మరింత ఆరోగ్యంగా ఉండాలంటే..!



చపాతీ లేదా రోటీ వంటి భారతీయ వంటలు గోధుమ పిండిని ఉపయోగించి తయారు చేస్తారు. రొట్టె పరిమాణం మరియు మందం ఒక చపాతీలో ఎంత ప్రోటీన్ కలిగి ఉందో ప్రభావితం చేస్తుంది, అయితే 6-అంగుళాల వ్యాసం కలిగిన చపాతీలో సాధారణంగా 3-4 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది.చపాతీలో ప్రోటీన్ కంటెంట్ ఇతర ఆహారాల కంటే ఎక్కువగా లేనప్పటికీ, సమతుల్య ఆహారం కోసం ఇది పోషకాహారాన్ని అందిస్తుంది. ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలకు మంచి మూలం కావడమే కాకుండా, గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్ మరియు అనేక రకాల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో గోధుమ పిండి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.చపాతీ ఇతర రకాల బ్రెడ్ లేదా పాస్తా లేదా వైట్ బ్రెడ్ వంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్‌ల కంటే ఆరోగ్యకరమైన ఆహార ఎంపికగా ఉంటుంది, ఇవి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం.అదనంగా, చపాతీని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవాలి, ఇందులో మీ శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు లభిస్తాయని నిర్ధారించుకోవడానికి వివిధ రకాల ఆహారాలు ఉంటాయి.

**చపాతీలో పోషకాలు**

6 అంగుళాల చపాతీలో నాలుగు గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. మీరు అధిక బరువుతో ఉంటే వాటిని తినడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక నూనె లేని చపాతీలో 102 కేలరీలు, 4 గ్రాముల ప్రోటీన్ మరియు 22 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. 802 సోడియం, 122 పొటాషియం, 3 గ్రా డైటరీ ఫైబర్, 5 కొవ్వు మరియు 0 కొలెస్ట్రాల్ ఉన్నాయి.చాలా దుకాణాల్లో కొనుగోలు చేసిన పిండిలో గోధుమ ప్రోటీన్ తొలగించబడింది. ధాన్యపు పిండిని వాడితే చపాతీలో ప్రోటీన్లు చాలా తక్కువగా ఉంటాయి. మీ బ్రెడ్‌ను మరింత ఆరోగ్యంగా మరియు పోషకమైనదిగా చేయడానికి దానికి ఏయే పదార్థాలను జోడించాలో మరింత చూద్దాం.

## దుమ్ముతో తిప్పలా?



పండగ వేళ.. ఇల్లంతా మెరిసేలా చేస్తాం. అసలే దుమ్ముతో పని! తుమ్ములు, దగ్గు.. అలర్జీల సమస్యలా? ఈ చిట్కాలను పాటించేయండి.గోరువెచ్చని నీటిలో తేనె కలిపి, రోజుకు రెండు మూడు సార్లు తాగండి. ఉపశమనం దొరుకుతుంది. దుమ్ము కాస్త లోపలికి వెళ్లిందంటే తుమ్ములు మొదలవుతాయి కొందరిలో! నిమ్మ, సిట్రస్ ఫలాలను ఎక్కువగా తీసుకోండి. వీటిల్లోని విటమిన్ సి అలర్జీలను దూరం చేస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి సమస్యను అదుపులోకి తెస్తుంది. గుమ్మడిలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లూ దగ్గు నుంచి ఉపశమనమిస్తాయి.లి పుదీనా ఆకులతో టీ చేసుకొని రోజులో మూడుసార్లు తాగండి. ఇందులో పంచదారకు బదులుగా బెల్లం లేదా తేనె వేసుకోవాలి. కాస్త నిమ్మరసమూ చేర్చుకుంటే రుచి బాగుంటుంది. పుదీనాలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మెంతాల్ గుణాలు తుమ్ములు, ముక్కు దురద వంటివి తగ్గిస్తాయి. దుమ్ము కారణంగా వచ్చే తుమ్ములు, ముక్కు కారడాన్నీ తగ్గిస్తాయి. యూకలిప్టస్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్ గుణాలుంటాయి. ఇది తుమ్ములనే కాదు.. ఆగకుండా వచ్చే దగ్గు నుంచీ ఉపశమనం కలిగిస్తుంది. అర స్పూను కొబ్బరి నూనెలో 3, 4 చుక్కల యూకలిప్టస్ ఆయిల్ కలిపి గొంతు, గుండె మీద రాస్తే సరి. వేడి నీటిలో కొన్ని చుక్కలు వేసి, ఆవిరి పీల్చినా ఉపశమనం ఉంటుంది. అలర్జీ లక్షణాలు కనిపించినప్పుడు ఆహారంలో ఎక్కువ మొత్తంలో నెయ్యిని చేర్చుకోండి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా సమస్యను తగ్గిస్తాయట.

## మేకప్.. ఇవి లేకున్నా ఓకే!



సాధారణంగా మేకప్ అనగానే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు మన దగ్గర ఉండాల్సిందే అని భావిస్తారు కొంత మంది. అయితే ఈ అభిప్రాయం అంత సరైనది కాదంటున్నారు నిపుణులు.కొన్ని రకాల ఉత్పత్తులు లేకపోయినా సౌందర్య పోషణలో వచ్చే లోటేమీ ఉండదంటున్నారు. మేకప్ వేసుకునే క్రమంలో ప్రైమర్, కన్సీలర్, బ్లష్, హైలైటర్.. ఇలా చాలా ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. అయితే వీటన్నింటికి బదులుగా కాస్త ప్రైమర్ రాసుకొని సాధారణ టాల్కమ్ పౌడర్ వేసుకున్నా మంచి లుక్‌ని సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. వెంటనే ఉపయోగించే విధంగా ఫేస్‌మాస్కుల్ని కొంతమంది బయటి నుంచి కొనుగోలు చేస్తారు. నిజానికి వాటి కంటే ఎవరి చర్మతత్వాలకు అనుగుణంగా వారు వీటిని ఇంట్లోనే తయారుచేసుకోవడం వల్ల చర్మానికి హాని కలగదు. ఖర్చూ కలిసొస్తుంది. బరువు తగ్గిన వారు, బాలింతలకు చర్మంపై స్ట్రెచ్‌మార్క్స్ రావడం సహజమే! అయితే ఇందుకోసం యాంటీ-స్ట్రెచ్‌మార్క్స్ క్రీమ్ కొనాల్సిన అవసరం లేదు. దానికి బదులు కొకోవా బటర్, పెట్రోలియం జెల్లీ, మాయిశ్చరైజర్.. వంటివీ సమాన ఫలితాల్నిస్తాయంటున్నారు నిపుణులు. కంటికి కాటుకే అందం.. కాబట్టి అదొక్కటి కిట్‌లో ఉంచుకుంటే సరిపోతుంది. ఇక మరీ అత్యవసరం కాకపోతే ఐషాడో, ఐలైనర్, ఐబ్రో ఉత్పత్తులు.. వంటివన్నీ కొనకపోవడమే మంచిది. తద్వారా వాటిలోని రసాయనాల ప్రభావం కంటిపై పడకుండా జాగ్రత్తపడచ్చు. దాంతో పాటు ఖర్చూ తగ్గించుకోవచ్చు.

# గ్రామీణ గాయకుడు గసికంటి కుమార్‌కు ఘనంగా సన్మానం



చొప్పదండి/ కరీంనగర్,జులై 23 (అక్షరం న్యూస్)
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన మావురాల ఎల్లమ్మ ఫేం గాయకుడు గసికంటి కుమార్ ఇటీవల ప్రముఖ గాయని మంగ్లీ కుమార్ నటించి ఆటపాటలతో అలరించి మావురాల ఎల్లమ్మ పాటకు మంచి గుర్తింపు రావడంతో పాటు కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చినందున,చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ గాయకుడు కుమార్ ని సన్మానం చేసాడు.ఈ సందర్భంగా కొత్తూరి మహేష్ మాట్లాడుతూ మట్టిలో వెలిసిన మాణిక్యం గసికంటి కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇది వరకు ప్రముఖ కవి గాయకులు గోరేటి వెంకన్న,వందేమాతరం శ్రీనివాస్, సుద్దాల అశోక్ తేజ లతో మన్ననలు పొందారని,ఇప్పుడున్న సమాజంలో మద్యం మత్తు కు బానిసైపోతున్నారని,చెడు వ్యసనాలకు అలవాటు పడిపోతున్నారు.అలాగే కలలపై మొగ్గుచూపితే ప్రతిభవంతులైతారని, రానున్న రోజులలో తెలంగాణ యాస భాష పాటలు తెలంగాణ రాష్ట్రానికి సినిమా రంగానికి ఆదర్శంగా నిలిచాయి. జానపదం పాటలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జానపద ఆట పాటల తెలంగాణ సాంప్రదాయాలు దేశానికి ఆదర్శంగా మిగిలాయి గ్రామం నుండి జిల్లా జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన గసికంటి కుమార్ మీరు సినిమాలలో రాణించాలని ఆయన కోరారు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాట్లాడారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేత



మద్నూర్ /జులై 22 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )
మద్నూర్ మండల కెంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు తెలిపారు. బుధవారం రోజున తహసీల్దార్ ముజిబ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న ఆయా గ్రామాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కాంతారావు, స్థానిక నాయకులకు ధన్యవాదములు తెలుపుతూ సంతోష వ్యక్త పర్చడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసిందని తెలిపారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయాన్నీ తెలియజేశారు. గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి కట్టడాల కోసం బెస్మిట్ వరకు పూర్తి చేసుకున్న వారి ఖాతాలలో లక్ష రూపాయలు జమ అవుతున్న విషయాన్నీ తెలియజేశారు. అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరు తో పాటు ఆహార భద్రత కార్డులు వారి ఇంటికి తెచ్చి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చినటువంటి హామీలను నెరవేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అవగాహన కల్పించి రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయన్ని ప్రజలు అందిస్తారని తెలిపారు. చెక్కుల పంపిణి కార్యక్రమం లో తహసీల్దార్ ముజిబ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు స్వామి, విట్టల్ గురూజీ, వాటానాల్వార్ రమేష్, గంగన్నా, మండల నాయకులు పాల్గొన్నారు.

## కురిసింది వాన.. మురిసింది నేల



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-23(అక్షరం న్యూస్)
గత నెల రోజుల నుంచి చినుకు లేదు.. దీంతో అరకొర కురిసిన వర్షాలకు సాగు చేసిన పంటలు కూడా ఎండుముఖం పట్టాయి.దీంతో రోజు వరుణుడు కోసం రైతులు నిత్యం పూజలు చేస్తున్నా కరుణచించలేదు కానీ
ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి ప్రభావంతో ముస్తాబాద్ మండలం లోని వివిధ గ్రామాల్లో బుధవారం భారీ వర్షం కురిసింది ఉదయం నాలుగు గంటలకు, సాయంత్రం వర్షం జోరుగా కురిసింది.వర్షాలకు పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లాయి. చెరువు లలోకి వరద నీరు చేరుతున్నది.
వర్షం కోసం అన్ని వర్గాలు ఎదురుచూస్తున్న సమయంలో ఎట్టకేలకు పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈదురు గాలులతో భారీ వర్షం కురుస్తుండటం తో పల్లపు ప్రాంతాల్లో నీరు చేరిందిమండలంలోని రామ లక్ష్మణ పల్లి వాగు ఉధృతంగా ప్రవాహించింది. ప లు గ్రామాల్లో పొలాలన్నీ నీటమునిగాయి. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. వరి ఆకుమడులకు ఈ వర్షం ఊపిరి పోసిందని అంటున్నారు. అదే విధంగా ఇప్పటికే నాటిన సరుగుడు మొక్కలకు ఈ వర్షం ఎంతో దోహదపడుతుందని చెబుతున్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా

చొప్పదండి/ కరీంనగర్ జులై 23 (అక్షరం న్యూస్ )
సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలంలోని సాంబయ్యపల్లె, గుమ్లాపూర్ గ్రామాల్లో గ్రామ ఇంచార్జులు కదారి శంకర్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు పెరుక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో 240 కోట్ల రూపాయల నిధులతో మండలంలోని గుమ్లాపూర్, సాంబయ్యపల్లె, కాట్నపల్లి గ్రామాల చెరువులను నింపడంతో పాటు 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించామన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మార్కెట్ డైరెక్టర్లు కొత్తపల్లి నవీన్, చుప్ప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ కవి,గాయకుడు గసికంటి కుమారుకు ఘన సన్మానం

చొప్పదండి/ కరీంనగర్, జులై 23 (అక్షరం న్యూస్)
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన సింగర్ గసికంటి కుమార్ ఎన్నో పాటలు పాడుతూ రాస్తూ రాణిస్తున్నారు. అద్భుతంగా పాటలు పాడుతుండడంతో పలువురు ఆయనకు అభినందనలు వెల్లువెత్తిస్తున్నారు. ఈ మేరకు కుమార్ ఇటీవల తాను దేవత మూర్తి మావురాల ఎల్లమ్మ బోనాలపై పాటలు పాడుతూ ప్రముఖ సింగర్ మంగ్లీ చేత అద్భుతంగా పాడించి వీడియో చేశారు. మంగ్లీతో పాటు గసికంటి కుమార్ అద్భుతంగా పాడి ఆమెతోపాటు నృత్యం చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కొండగట్టు చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గసికంటి కుమారును ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సింగర్ గా రచయితగా గసికంటి కుమార్ అద్భుతంగా రాణించడం చొప్పదండితోపాటు జిల్లాకు గర్వకారణం అన్నారు. కళా రంగంలో ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మావురాల ఎల్లమ్మ బోనాలపై అతను పాడిన పాట ప్రస్తుతం వైరల్ గా మారుతుంది అన్నారు. ప్రముఖ సినీ గాయని మంగ్లీతో పాడి నృత్యం చేసిన మావురల ఎల్లమ్మ బోనాల ఈ



వీడియో సాంగ్ ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉందన్నారు. భవిష్యత్తులో కుమారు మరిన్ని అద్భుతమైన ఎన్నో పాటలు రాణిస్తూ పాడి గొప్పగా పేరు సాధించాలని ఆకాంక్షించారు. సినీ రంగంలో అడుగుపెట్టి సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ కొత్తూరి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం.ఎస్ ఎఫ్ ఐ - పి డి ఎస్ యు

- విద్యాశాఖ మంత్రిని నియమించాలి.
- స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి..
- విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి.
- ఎన్ ఈ పి -2020 రద్దు చెయ్యాలి.
- ప్రైవేటు పాఠశాల ,కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 23/ అక్షరం న్యూస్ :వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించడం జరిగిందని వామపక్ష విద్యార్థి నాయకులు అన్నారు... ఈ కార్యక్రమం ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ ఎఫ్ ఐ , పి డి ఎస్ యు నాయకులు భూపేందర్, శివప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని అసమర్థత ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని తక్షణమే నియమించాలని, గత కొన్ని సంవత్సరాలుగా 8,600 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలని, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు అలాగే , యం ఇ ఓ, డి ఇ ఓ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలకు కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్ ,కాస్మోటిక్స్ బకాయిలను విడుదల చేయాలని, ప్రవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని, తదితర డిమాండ్ల విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు బందు నిర్వహించడం జరిగిందని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించిన యెడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి , గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ గతి అయితే పట్టిందో విద్యార్థుల జీవితాలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటలాడుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని వారన్నారు, విద్యారంగ సమస్యలను పరిష్కరించిన యెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ బంద్ విజయవంతానికి సహకరించిన విద్యార్థులకు పాఠశాల కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో,రామ్ చరణ్, ఆదిత్య స్టాలిన్ మనోజ్ కార్తీక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటిని వెంటనే తొలగించిన ఎంపీ ఓ

ఓదెల /పెద్దపల్లి జూలై 23 (అక్షరం న్యూస్) ఓదెల గ్రామంలో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఓదెల వెటర్నరీ హాస్పిటల్ వెనకాల విపరీతమైన మురుగునీరు చేరి దుర్వాసనతో విపరీతమైన నీరు చేరి ఆ ఏరియాలో ఉండే ఇండ్లకు చేరే అవకాశం ఉన్నందున వెంటనే ఈ విషయం స్థానిక మండల పరిషత్ అధికారికి సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఎంపీ ఓ షబ్బీర్ భాష దగ్గరుండి జెసిపి సాయంతో నీటిని తొలగించారు అదే కాక గ్రామంలో ఉండే చెత్తను తీసుకువచ్చి పూర్తిగా చెరువులోనే వేయడం వల్ల చెరువు మొత్తం విషపూరితమైందని దీని ద్వారా విపరీతమైన దుర్గంధం వాసన వస్తుందని



వర్షాకాలం అవడం వల్ల అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు సూచించారు

# స్థానిక సంస్థలఎన్నికలకు సిద్ధంగా ఉండండి పార్టీ శ్రేణుకు కార్యకర్తలకు మానే రామకృష్ణ విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 23 /అక్షరం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ నియోజకవర్గ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీ మరియు ఎంపీటీసీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు మరియు మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చినా సీఎం రేవంత్ రెడ్డి పాలన 20 నెలలు గడిచిన ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు అక్కా చెల్లెమ్మలకు తులం బంగారం, 2500 రూపాయలు మరియు స్కూటీలు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని తుంగలోకి తొక్కినారని మండిపడ్డారు. కెసిఆర్ బిఆర్ఎస్



పార్టీ ప్రభుత్వ పాలనలో అందినటువంటి అద్భుత పథకం కెసిఆర్ కిట్ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ దవాఖానాలకు వెళ్లి ప్రసవాలు చేయించుకునే వారని, ఈ పథకం ద్వారా ఆడబిడ్డ పుడితే 13 వేల రూపాయలు మగ బిడ్డ పుడితే 12 వేల రూపాయలు మరియు తల్లులు శిశువులకు అవసరమయ్యే వస్తువులు అందజేసే వారిని, కెసిఆర్ దూరదృష్టితో కెసిఆర్ కిట్ పథకాన్ని అమలుపరిచారని, ప్రభుత్వ దవాఖానాల రూపురేఖలు మార్చారని కొనియాడారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 24 నెలలు నడుస్తున్న కెసిఆర్ కిట్ లాంటి బృహత్తర పథకాన్ని నిలిపి వేయడం వల్ల తల్లులెందరో బాధపడుతున్నారని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తుంగలోకి తొక్కి నిరుపేదలను ఇబ్బంది పెట్టడం దుర్మార్గం అని మానే రామకృష్ణ గారు ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో కేసీఆర్ గారి సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలన లో మోసాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలం అందరం కష్టపడి పనిచేసి, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

# ఆర్టీసీ మహాలక్ష్మి పథకం వ్యాసరచన పోటీలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

### లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 23 /అక్షరంన్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన తెలంగాణ ఆడపడుచులకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 23/07/2025 నాటికి రెండు కోట్ల మంది ప్రయాణించిన సందర్భంగ భద్రాచలం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు అందులో భాగంగా వ్యాసరచన పోటీలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన పదో తరగతి విద్యార్థిని ఎడ్ల శ్రీ కారుణ్య మొదటి బహుమతి, మరో పదో తరగతి విద్యార్థిని అయిన సున్నం కీర్తిక రెండో బహుమతి సాధించినారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ద్వితీయ బహుమతుల విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహాలక్ష్మి పథకం విజయవంతం కొనసాగుతున్న నేపథ్యంలో వ్యాసరచన రూపంలో మహాలక్ష్మి పథకం యొక్క ప్రాధాన్యతను



విద్యార్థులను తెలియజేశారని అన్నారు. ప్రత్యేకించి లిటిల్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ బహుముఖ ప్రతిభను కనబరుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఈ విద్యార్థిని విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ఎన్ని ఎక్కువ పోటీ పరీక్షల పాల్గొంటే అంత అనుభవాన్ని సాధిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని స్పష్టం చేశారు.

# మొఘ గ్రామంలో 25 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు

మద్నూర్ /జులై 22 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డోంగ్లీ మండలం మొఘ గ్రామంలో 25 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ తెలిపారు. బుధవారం రోజున డోంగ్లీ మండల ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో సిసి రోడ్డు పనులకు పూజలు నిర్వహించడం జరిగింది. వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కృషి స్వభావం తో గ్రామంలో ప్రజలకు సదుపాయాలు, సౌకర్యాలు, కాలనీ వాసులకు వర్ష కాలంలో రహదారి గుండా ఎలాంటి ఇబ్బందులు కలగారదని నూతన సిసి రోడ్డు పనులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం తో గ్రామంలో ప్రజలకు సిసి రోడ్డు ద్వారా సౌకర్యాలు కలుగుతాయాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద , బడుగు బలహీన వర్గాల అభివృద్ధి వారి సంక్షేమం కొరకు ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అనీ కొనియాడారు. ఎన్నో ఏండ్ల నుండి ఎదురుచూస్తున్న నూతన రేషన్ కార్డులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కొరకు ఆహార భద్రత కార్డులు నేరుగా గ్రామ పంచాయతీ సెక్రెటరీల ద్వారా అందివ్వానున్నదని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరైనా కుటుంబాలు సంతోష వ్యక్త పర్చడం జరుగుతుందని



తెలిపారు. ఏ ప్రభుత్వ హయాంలో ఇవ్వని 3 నెలల సన్నటి బియ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం రేషన్ ఒకే దపా తీసుకున్న విషయాన్నీ తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండాలు రేపా రేపా లాడే విధంగా అందరు కలిసి కట్టుగా ఐకమత్యం గా విజయ డంకా మోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, యునుస్ పటేల్, సూసైటీ మాజీ చైర్మన్ శివాజీ పటేల్, నాగేష్ పటేల్, ఎంపీటీసీలు బాలాజీ పటేల్, హన్మంత్ పటేల్, ఉమాకాంత్ పటేల్, ఉప సర్పంచ్ నాగేష్ పటేల్, సాయి పటేల్, సంగ్రామ్ పటేల్, మల్లుగొండ, రసూల్, మొయిన్, మధు, మాష్ణాజి, లింగురామ్, శంకర్ పటేల్, గంగారాం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూత్ సభ్యునికి ఆర్థిక సాయం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -23(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం కొండ పూర్ గ్రామం లో లక్కీరెడ్డి వెంకటేష్ రెడ్డి గత కొద్దీ కాలంగా అస్వస్థతకు గురి కావడం రెడ్డి యూత్ వారు తమ యూత్ సభ్యుడు ఐనా వెంకటేష్ రెడ్డి కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 15000వేల రూపాయలను వారి కుటుంబం కు అందచేసి ఔదార్యాన్ని చాటారు. ఒకరికి ఒకరు సహాయపడని ఈ రోజుల్లో ఆపదలో ఉన్న తమ యూత్ సభ్యునికి అండగా నిలవడం పట్ల గ్రామస్తులు యూత్ సభ్యులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గుడికందుల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, క్యాషియర్ ఐనేని బాలకిషన్ రెడ్డి, యూత్ సభ్యులు, గుడి కందుల మహేందర్ రెడ్డి, ఇందల భాస్కర్ రెడ్డి, ఇందల మహేందర్ రెడ్డి, తినేటి భగత్ రెడ్డి, బండి ఆదర్శ్ పటేల్, పొట్టపల్లి వెంకటేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు



# ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఏ ఐ యు ) నూతన కమిటీ ఎన్నిక..

- అధ్యక్ష కార్యదర్శులుగా బండారు అరుణ్ చందు , పాయం రవి వర్మ..
- 12 మందితో నూతన వర్గం ఎన్నిక.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 23 /అక్షరం న్యూస్ : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాచలం 12 మందితో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యులు జల సూత్రం శివరామ ప్రసాద్ ప్రకటించారు. ఈ సమావేశం టీ చైతన్య అధ్యక్షతన హరిత టూరిజం హెూటల్ నందు నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జే శివరాం ప్రసాద్ , రాష్ట్ర నాయకులు మరియు జిల్లా అధ్యక్షుడు ఎంవి ప్రసాద్ రావు , రాష్ట్ర నాయకులు పి కిషన్ రావు మరియు సీనియర్ న్యాయవాది నందూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భారత దేశంలోనే అతిపెద్ద సంఘమని 28 రాష్ట్రాల్లో ప్రస్తుతం న్యాయవాదుల సమస్యలపై సేవలందిస్తున్న అతిపెద్ద సంఘమని ఎప్పటికప్పుడు న్యాయవాదుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, స్థానిక న్యాయవాదుల సమస్యలు, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లవేళల న్యాయవాదులకు అండగా నిలిచిన ఏకైక సంఘం ఐలు అని సంఘమని అన్నారు. ఐలు సంఘం అనేది ఏ వర్గానికో ఒక కులానికి ఒక ప్రాంతానికి చెందింది కాదని న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే ఏర్పాటు చేసిన సంఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పుష్పలత, యం,సంధ్యారాణి, ఎ అంజిలి కుమారి, కృష్ణవేణి, విద్యాధరి, భజన సతీష్ కుమార్, సింగారం మల్లేష్, ఉప్పు గౌతమ్ కుమార్, కొత్త మల్లేశ్వర రావు, ఎస్ మహేష్, బివి కార్తీక్, అరవింద్, సంద్ర భుపేందర్, కోరాడ శ్రీనివాస రావు న్యాయవాదులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా గ్రామ కార్యదర్శులను అప్రమత్తం చేసిన అధికారులు

ఓదెల/ పెద్దపల్లి జూలై 23(అక్షరం న్యూస్) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి పంచాయతీ కార్యాలయానికి ఇన్చార్జిలను నియమించడం జరిగిందని ఎంపీడీవో జీ తిరుపతి అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా గ్రామాలలో కల్వర్టు లో ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వరద నీరు నిలవకుండా చేయాలని కల్వర్టు లో చెత్తాచెదారంతో ఉండడంతో నీరు అధికమై ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున కల్వర్టు ల దగ్గర ఎలాంటి ప్రాణాలు నష్టం జరగకుండా ఉండటానికి ఇన్చార్జిలను నియమించడం జరిగిందని అన్నారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎంపీడీవో జీ తిరుపతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ షబీర్ బాషా తో పాటు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 23: స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో బుధవారం జరిగిన బీజేపి మ ఖ్య కార్యకర్తల సమావేశానికి మండల పార్టీ అధ్యకుడు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతవహించగా, వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బీజేపీ జెండాను ఎగురవేయడానికి కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్. దామోదర్ రెడ్డి, కొంరెల్లి, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్, ఉడుత రంజిత్, వన్దేష్, బొల్ల అఖిల్, చెవ్వ రాజు, వల్లాల శ్రీనివాస్, దైతల రంజిత్, దొరగల్ల రవి, పడకంటి రవీందర్, రా ఘవేంద్ర, మంద రాములు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# హైమస్ లైట్ ప్రారంభం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -23(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి నిధులతో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో హై మాస్ లైట్ ను స్థానిక గ్రామస్తుల తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గూడూరు గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చీటి వెంకటనర్సింగ . గూడూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ మందాడి నాంపల్లి కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ యాదవ సంఘం అధ్యక్షులు జాంపెల్లి వెంకటేష్ కోశాధికారి మందటి మహేందర్ యాదవ సంఘ సభ్యులు, యువకులు తతితరులు పాల్గొన్నారు.

## పవన్ స్వాగ్ అంటే ఇష్టం: నారా లోకేశ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జోరు చూస్తుంటే గత సినిమాల తాలూకు రికార్డులు బద్దలు కొట్టేలా ఉన్నాడు. మొదటి రోజు ఓపెనింగ్స్ ఊహించిన దానికి మించి ఉండేలా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసిన హరిహర వీరమల్లు హంగామా కనిపిస్తోంది. పవర్ స్టార్‌ను ఎప్పుడెప్పుడు స్క్రీన్ మీదా చూస్తామా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరికొన్ని గంటల్లో హరిహరుడు వీరతాండవం చేయబోతున్నాడు. కాగా హరిహర వీరమల్లుకు అటు- సినీ ప్రముఖులు.. ఇటు- రాజకీయ ప్రముఖులు తమ అబినందనలు తెలుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఐటి మినిస్టర్ నారా లోకేష్ హరిహర వీరమల్లుకు విషెష్ తెలియజేస్తూ 'మా పవన్ అన్న సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న చిత్ర బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ ఈ సినిమాను చూసేందుకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన వ్యక్తిగత ఖాతాలో టీ-÷-వట్ చేసారు. నారా లోకేష్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నారా లోకేష్ కు కృతజ్ఞలు తెలుపుతూ కామెంట్స్ చేస్తున్నారు. నేడు ప్రీమియర్స్ తో విడుదల కానున్న హరిహర వీరమల్లు సినిమాను పవర్ స్టార్ తో కలిసి నారా లోకేష్ స్పెషల్ చూడబోతున్నట్టు- సమాచారం.

## షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల




హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ-జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ వరకు ఆడటం కష్టమే..

ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు. 2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లి షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు. ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉండటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లి, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్ట్‌లలో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని



అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉండటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. 'వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు' అని హర్భజన్ వివరించాడు. ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లీ, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల %ఖూా% సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. 'ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.' అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లీ, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.

# పలు మార్పులతో బరిలోకి దిగనున్న ఇరుజట్లు

ఇంగ్లాండ్ తో మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. బుధవారం ప్రారంభమైన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కీలకమైన ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు మార్పులు చేశాయి. ముఖ్యంగా ఇండియా గాయపడిన తెలుగు కుర్రాడు, పేస్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి స్థానంలో మరో ప్లేయర్ శార్దూల్ ఠాకూర్ ను జట్టులోకి తీసుకుంది. ఇక స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్ లో ఆడనున్నాడు. 24 ఏళ్ల కుర్ర పేసర్ అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేయనున్నాడు. అలాగే వెటరన్ ప్లేయర్ కరుణ్ నాయర్ స్థానంలో లెఫ్టాండర్ సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకున్నాడు. ఇంగ్లాండ్ బౌలింగ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. ఇక ఈ వేదిక స్వింగ్ బౌలింగ్ కు అనుకూలంగా ఉండటంతో అటు బ్యాట్ కు ఇటు బంతికి సమతూకం ఉండనుందని తెలుస్తోంది. ఈ వేదికపై ఇండియా ఎప్పుడూ గెలవకపోవడంతో.. ఈసారి లెక్క సరి చేయాలని భావిస్తోంది. ఇక గెలుపే టార్గెట్ గా బరిలోకి దిగిన ఈ మ్యాచ్ లో కొన్ని మార్పులతో భారత్ ఆశ్చర్యపర్చింది. ముఖ్యంగా వెటరన్ కరుణ్ స్థానంలో సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. అనుభవం కంటే కూడా ఫామ్ నే దృష్టిలో పెట్టుకుని టీమ్ మేనేజ్మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉంది. ఇప్పటికే మూడు టెస్టులు ఆడిన కరుణ్.. కంబ్యాక్ లో అంతగా ఆకట్టుకోలేదు. ఆరు ఇన్నింగ్స్ లలో కలిపి 131 పరుగులు మాత్రమే చేశాడు.



దీంతో సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. మరోవైపు శార్దూల్ ను తీసుకుని ఆశ్చర్యానికి గురి చేసింది. నితీశ్ బ్యాటింగ్ ఆల్ రౌండర్ కాగా, శార్దూల్ బౌలింగ్ ఆల్ రౌండర్. తొలి టెస్టులో తను విఫలం కాగా, ఈ మ్యాచ్ లో ఆకట్టుకోవాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ఇక కెప్టెన్ గా ఈ సిరీస్ లోనే బాధ్యతలు తీసుకున్న శుభమాన్ గిల్.. ఈ మ్యాచ్ లోనూ టాస్ గెలవలేదు. వరుసగా నాలుగోసారి కూడా టాస్ ఓడిపోయాడు. మరోవైపు టాస్ గెలిచిన స్టోక్స్ .. మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ తీసుకున్నాడు. ఈ వేదికపై ఫస్ట్ బౌలింగ్ చేసిన రికార్డు లేకపోయినప్పటికీ, తమ జట్టుపై ఉన్న విశ్వాసంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. తొలి రోజు క్లౌడ్ కవర్ ఉండటంతోపాటు పిచ్ కాస్త బౌలర్లకు సహకరిస్తుండటంతో స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మ్యాచ్ ద్వారా అనుల్ కాంబోజ్ అరంగేట్రం చేశాడు. చివరిసారి ఈ వేదికలో దిగ్గజం అనిల్ కుంబ్లే అరంగేట్రం చేయగా.. ఇప్పుడే అదే ఇన్షియల్ (ఏకే) గల కాంబోజ్ కూడా డెబ్యూ చేయడం విశేషం. మరో వైపు అంతర్జాతీయ క్రికెట్లో ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లను కుంబ్లే తీయగా, డొమెస్టిక్ లో కాంబోజ్ ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లు తీయడం విశేషం. తను కూడా కుంబ్లేలాగా రాణించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.

## ఇండియన్ గ్రేటెస్ట్ ప్లేయర్స్ లిస్ట్ ప్రకటించిన శాస్త్రి

భారత మాజీ కోచ్, ప్రఖ్యాత కామేంటేటర్ రవి శాస్త్రి తాజాగా ఒక షోలో అడిగిన ప్రశ్నకు జవాబుగా ఒక జాబితాను ప్రకటించాడు. ఇండియా తరపున ఆడిన ఐదుగురు గ్రేటెస్ట్ ప్లేయర్ల జాబితాలో కొందరు దిగ్గజాలకు చోటు దక్కలేదు. ఈ జాబితాలో సునీల్ గావస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీకి చోటు కల్పించాడు. దీనిపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దిగ్గజ క్రికెటర్లు అయిన సౌరవ్ గంగూలీ, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లేలను ఎలా శాస్త్రి విస్మరించాడంటూ ఆయా ఆటగాళ్ల అభిమానులు కాస్త ఫైర్ అయ్యారు. వారి ఘనతలను ఏకరువు పెడుతూ, సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. నిజానికి శాస్త్రి ప్రకటించిన జాబితాలో ఐదుగురు ఉద్ధండులే అయినా, తమ అభిమాన ప్లేయర్ కు చోటిస్తే బాగుండేనని పేర్కొంటున్నారు. ఇక ఈ ఐదుగురుని సెలెక్ట్ చేయడం వెనకాల శాస్త్రి తన ఐడియాలజీని ప్రకటించాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను సాధించిన సచిన్ కు తాను నెంబర్ వన్ పొజిషన్ ఇస్తానని శాస్త్రి పేర్కొన్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో 24 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ తోపాటు వంద సెంచరీలను సాధించడం తిరుగులేని రికార్డనిపేర్కొన్నాడు. అలాగే టెస్టులు వన్డేల్లో అత్యధిక పరుగులు, అత్యధిక అర్ధ సెంచరీలు, అత్యధిక మ్యాచ్ లు ఆడిన ఘనత ఇలా చాలా రికార్డులు సచిన్ పేరిట ఉన్నాయి. అలాగే తను ఆడిన కాలంలో ఎందరో మేటి బౌలర్లను తను ఎదుర్కొన్నాడని గుర్తు చేశాడు. ఆ తర్వాత స్థానంలో వివిధ ఆటగాళ్లను పేర్కొన్నాడు. అందులో సునీల్ గావస్కర్.. ఇండియా తరపున లెజెండరీ పొజిషన్ ను అందుకున్న తొలి ప్లేయరని గుర్తు చేశాడు. టెస్టుల్లో పదివేల పరుగుల రన్స్ క్లబ్ ని స్థాపించింది గావస్కర్ అని తెలిపాడు. అలాగే 1983 వన్డే ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో తను సభ్యుడని గుర్తు చేశాడు. ఇక మిగతా ముగ్గురిలో ఎవరి ప్రత్యేకత వారికే నిలుస్తుంది. ముఖ్యంగా కపిల్ దేవ్ సారథ్యంలో వన్డే ప్రపంచకప్ ను భారత్ తొలిసారిగా సాధించింది. మేటి ఆల్ రౌండర్ గా తనను ఇప్పటివరకు పరగిణిస్తారు. ఇక కోహ్లీ విషయానికొస్తే సచిన్ తర్వాత ఆ స్థాయిలో పేరు తెచ్చుకున్న ఆటగాడు కోహ్లీనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఛేజ్ మాస్టర్ గా తను గుర్తింపు పొందాడు. అలాగే సచిన్ 49 వన్డే సెంచరీల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు. మరోవైపు ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా ఉన్న కాలంలో భారత్ కు స్వర్ణయుగం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మూడు ఐసీసీ టైటిల్స్ ని సాధించిన ఏకైక భారత కెప్టెన్ గా తను రికార్డులకెక్కాడు. హెలికాప్టర్ లాంటి షాట్లతో క్రికెట్ ను మరింత ఉత్తేజితం చేశాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏదేమైనా శాస్త్రి తాజా జాబితాలో భారత అభిమానుల్లో కొత్త చర్చ నడుస్తోంది.

# హాట్‌కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు






పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్‌లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది.. నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు- రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.

## హరిహర వీరమల్లు కథపై అప్పుడే అంచనాలు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వెండితెర ఆగమనానికి మరెంతో టైమ్ లేదు. హరిహర వీరమల్లు ప్రీమియర్స్ తో రిలీజ్ కాబోతోంది. అందుకు సంబంధించి బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే అసలు ఈ సినిమా ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ ఏంటి ఎలా ఉందని ఈలోగానే కొందరు ఆరాలు స్టార్ట్ చేసారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం హరిహర వీరమల్లు టాక్ ఎలా ఉందంటే.. క్రిష్ జాగర్లమూడి రాసిన ఈ సినిమా కథ చాలా బాగుందట. కోహినూర్ డైమండ్ చుట్టూ తిరిగే ఈ కథను క్రిష్ అలాగే ఏ ఎం జ్యోతికృష్ణ అద్భుతంగా తెరకెక్కించారట. పవర్ స్టార్ ఎంట్రీ సీన్ చాలా బాగుంటుందని ఫ్యాన్స్ కు ట్రీట్ ఇస్తుందని టాక్. అయితే సినిమాలో ఎక్కువ క్యారెక్టర్స్ ఉండడం వలన పాత్రల పరిచయానికి కాస్త ఎక్కువ -టైమ్ తీసుకున్నారని అక్కడ కాస్త స్లో అవుతుందని, యాక్షన్ ఎపిసోడ్స్ సూపర్ గా ఉంటయట. ఇక ఇంటర్వెల్ ఎపిసోడ్ భారీగా ఉంటుందని తెలుస్తోంది. ప్రతి బ్లాక్ ఫ్యాన్స్ కు గూస్ బమ్స్ ఇస్తుందట. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈజ్‌తో చాలా బాగా చేసాడని, ఎలివేషన్స్ కూడా ఎక్కువగా ఉన్నాయి. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఫ్యాన్స్ కు పవర్ స్టార్ ప్యూర్ ఫ్యాన్స్ స్టఫ్ ఇవ్వబోతున్నాడని సమాచారం అందుతోంది. మరి హరహర ఎలా ఉండబోతున్నాడు అనేది మరికొన్ని గంటల్లో పూర్తి క్లారిటీ వస్తుంది.

## మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం

**వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం**




ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్‌లో తొలిసారిగా టీ20 సిరీస్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది. హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్?, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది. నాట్ సీవర్ (98బీ 105 బంతుల్లో 11ఐ4) గొప్పగా ఆడినా కానీ లాభం లేకుండా పోయింది. ఎమ్మా లాంబ్ (68), అలిస్ (44) రాణించినా ఇంగ్లాండ్ గెలవలేకపోయింది. అలా మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో ఓడిపోయింది.

## ఛత్రపతి ప్రాజెక్టును రద్దు చేసుకున్నాం: అమిత్ రాయ్

మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు అమిత్ రాయ్ దర్శకత్వం వహించబోతున్నట్లు- బాలీవుడ్ మీడియాలో పలు కథనాలు వెల్లడయ్యాయి. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ రద్దయినట్లు దర్శకుడు అమిత్ రాయ్ ప్రకటించాడు. ఈ ప్రాజెక్ట్ నిలిచిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలను ఆయన వెల్లడించనప్పటికీ, బాలీవుడ్ పరిశ్రమపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ క్రూరమై ఒదని విమర్శిం చారు.

పరిశ్రమలో జరిగిన అనుభవం తనకు ఒక పాఠం నేర్పించిందని, అందుకే తన తదుపరి చిత్రాన్ని తానే నిర్మించుకో వాలని నిర్ణయిం చుకున్నానని అమిత్ రాయ్ తెలిపారు.



## రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు: నిత్యామీనన్

బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా: రెజీనా



సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళుతున్నాను' అని చెప్పారు.



## పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర



టీమిండియా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర సృష్టించాడు. 35 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్ర చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌తో అన్షుల్ కంబోజ్.. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. భారత్ తరపున టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన 318వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు. భారత పేసర్లు ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాలతో జట్టుకు దూరం కావడంతో అన్షుల్ కంబోజ్ ఈ అవకాశాన్ని అందుకున్నాడు. ఆకాష్ దీప్ తరహా శైలిలోనే బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉండటంతో ప్రసిధ్ కృష్ణను కాదని ఈ యువ పేసర్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది. దాంతో అనిల్ కుంబ్లే సరసన ఈ యువ పేసర్ నిలిచాడు. 1990లో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానం వేదికగానే అనిల్ కుంబ్లే టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అన్షుల్ కంబోజ్.. ఈ మైదానంలో తొలి మ్యాచ్ ఆడుతున్నాడు. ఓవరాల్‌గా ఈ మైదానంలో అరంగేట్రం చేసిన 11వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు. 51 ఏళ్ల తర్వాత ఈ ఘనతను అందుకున్న తొలి భారత పేసర్‌గా రికార్డ్ సాధించాడు. 1974లో మదన్ లాల్ ఇదే మైదానంలో టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. హర్యానాకు చెందిన అన్షుల్ కంబోజ్.. గత సీజన్ రంజీ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీ క్రికెట్‌లో అన్షుల్ కంబోజ్ మెరుగైన రికార్డ్స్ ఉన్నాయి. జయ్ హజారే ట్రోఫీ 2023-24లో హర్యానా విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 3.58 ఎకానమీతో 17 వికెట్లు పడగొట్టాడు. 30 టీ20ల్లో 19.85 సగటుతో 28 వికెట్లు పడగొట్టాడు. 25 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 20.20 సగటుతో 40 వికెట్లు తీసాడు. 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 22.89 సగటుతో 79 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ ఏ తరపున రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీ సాధించాడు. బ్యాటింగ్ సామర్థ్యం కలిగి ఉండటం అతని అదనపు బలం. దాంతోనే అతనికి టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 2-1తో వెనుకంజలో ఉన్న టీమిండియా.. సిరీస్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్ గెలవడం కీలకం. ఈ మ్యాచ్‌లోనూ టాస్ ఓడిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. భారత ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ నిలకడగా ఆడి తొలి సెషన్‌ను 78/0తో ముగించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609